RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 188 | శుక్రవారం, 31 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్

- రాష్ట్రం మొత్తం పర్యాటక వలయం
- రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఫిబ్రవరి 10లోగా పర్యాటక విధానాన్ని సిద్ధం చేయాలని స్పష్టీకరణ
- పర్యాటకరంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుంది
- ఎకో టూరిజానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు



హైదరాబాద్

తెలంగాణలో ఉన్న సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10లోగా సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాలను రాష్ట్రానికి ఆదాయం, గుర్తింపు వచ్చేలా రూపొందించాలని పేర్కొన్నారు. ఎకో టూరిజానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలన్నారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను సింగపూర్ తరహా విధానాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సీఎం తన నివాసంలో పర్యాటకశాఖపై సమీక్ష నిర్వహించారు. సింగపూర్ వంటి దేశాలు తక్కువ ప్రదేశంలో వైవిధ్యమైన ప్రణాళికతో పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షిస్తూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయి. ఇదే -



## తెలంగాణ పర్యటనకు రాహుల్

- కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- ప్రధానంగా జిహెచ్ఎంసిలో అత్యధిక సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది
- మహాత్మా గాంధీ కలలు కన్నా సమానత్వం కోసం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాం

హైదరాబాద్

ఫిబ్రవరి రెండవ వారంలో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూర్యపేట జిల్లాలో పర్యటించనున్నట్లు, ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తెలిపారు. గాంధీ భవన్ వద్ద మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. పలు కీలక విషయాలను వెల్లడించారు.మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రధానంగా జిహెచ్ఎంసిలో అత్యధిక సీట్లు గెలిచి మేయర్



## బడ్జెట్‌కు అంతా రెడీ!

- రేపు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మల సీతారామన్
- మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు
- వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన
- ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషణ
- సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం



## చట్టానికి ఎవరూ అతీతులు కారు

- మహిళా ఐపీఎస్ దంపతుల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!
- ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలి
- ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచన
- ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నాం



## రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయి

- కాంగ్రెస్ దుష్పరిపాలనతో తెలంగాణ వందేళ్ల వెనక్కి
- కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర
- అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు
- 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుంది ?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్

కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లి పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని విరుచుకుపడ్డారు. అబద్దం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ -



## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు

- ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన అతిషి
- బీజేపీ చేసిన తప్పులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ
- అతిషి ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

## కమలం... అదిరిపోయే వ్యూహం

- ప్రజల్లోకి వెళ్లేందుకు బీజేపీ ప్రయత్నాలు
- రాష్ట్రంలో రోజు రోజుకీ బలం పెంచుకుంటోంది
- త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలనే గెలివాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది
- త్వరలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి
- ఈ స్థానాలకు కైవసం చేసుకునేందకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్ధం చేస్తోంది

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బలం పెంచుకుంటోంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 40 స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన చెప్పుకోదగ్గ స్థానాలు దక్కలేదు. ఆ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసారిగా పార్టీ పుంజుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఆరు స్థానాలతో గెలిచే అవకావముంటుందని చాలా మంది రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే బీజేపీ ఎనిమిది స్థానాలు సాధించి ప్రజలు మద్దతు తమ వైపు ఉందని ప్రూఫ్ చేసుకుంది ఈ ఎన్నికల్లో బీజీపీ, కాంగ్రెస్‌కు చెరో ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకున్నాయి.అయితే అప్పటి నుంచి బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. ఇతర పార్టీల కార్యకర్తలను పెద్ద ఎత్తున బీజేపీలో చేర్చుకుంటుంది. త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక



## మహాకుంభమేళలో అగ్ని ప్రమాదం

- మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి.
- జనవరి 19న తొలి అగ్నిప్రమాదం
- ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం
- మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభమైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు



# సంపాదకీయం

## ఆత్మనిర్భర్ ఎవరి కోసం?

ఇటీవల విశాఖ వచ్చిన, ప్రభుత్వంలో నెంబర్ 2గా వున్న మంత్రి లోకేష్ విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రశ్నలు వేయడం లేదేమని విలేకర్లను ఎదురు ప్రశ్న వేశారు. కూటమి ప్రభుత్వం ప్యాకేజీతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నుండి బయట పడేసిందని, ఇక ప్రమాదం లేదని మరోసారి విశాఖ ప్రజలను, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వ పెద్దలు ఎవరి స్థాయిలో వారు ఇదొక విజయంగా తమ ఖాతాల్లో వేసుకోవడానికి పోటీ పడ్డారు. ఇంత మంచి ప్యాకేజీ అయితే కూటమి ప్రభుత్వం జనవరి 8వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన వేల మంది ఉత్తరాంధ్ర ప్రజలు పాల్గొన్న బహిరంగ సభలో ఎందుకు ప్రకటించలేదు? దీనినిబట్టి ఆ ప్యాకేజీ అతరార్థం ఏమిటో అర్థమౌతున్నది. మొత్తంగా పరిశీలిస్తే గత నాలుగు సంవత్సరాలుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం సంపూర్ణమైన మద్దతు తెలియజేసింది. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉంటామని చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రధాని మోడీ విశాఖ పర్యటన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా విశాఖ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది. అదే వేదిక మీద నుండి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం కాకుండా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సముద్ర తీరానికి దగ్గరగా ఆర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వస్తుందని, దీనికి కావలసిన ముడిసరుకు, సొంత గనులు కేటాయించాలని ప్రధాన మంత్రికి ఢిల్లీలో నివేదించామన్నారు. దానికి ప్రధానమంత్రి హామీ కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఇంతకంటే ఆంధ్ర రాష్ట్రానికి కావలసింది ఏముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి ప్రభుత్వ రంగ పరిశ్రమల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే అర్థమవుతుంది.

ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నక్కపల్లిలో మొదటి విడత 2200 ఎకరాలు, రెండో విడత 2400 ఎకరాలు మొత్తం కలిపి 4600 ఎకరాల ఖరీదైన భూములు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నది. ఇందులో రూ.1 లక్ష 35 వేల 964 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు భ్రమలు కల్పిస్తున్నారు. దీనికి ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి గనులు కేటాయించాలని నిర్ణయించారు. ఈ ప్రైవేటు స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనుల్లో సుమారు 25,000 మందికి ఉపాధి వస్తుందని, మొదటి దశలో ఉత్పత్తి ప్రారంభిస్తే 20 వేల మందికి శాశ్వత ఉద్యోగాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ప్రభుత్వం నుండి భూములను కొల్లగొట్టడానికనేది లోగుట్టుగా వున్నది! ఇప్పటికే విశాఖ పోర్టులో ఈ.క్యూ బెర్తు అదానీ కంపెనీ లీజుకు తీసుకుని బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.350 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఉదంతం కళ్ల ముందే ఉంది. బెర్తుల్లో పెట్టుబడులు పెట్టామనే పేరుతో ఒకే ఒక వెసల్ వ్యాపారం చేసి రూ. 55 వేల కోట్లు నష్టం వచ్చిందని పోర్టు యాజమాన్యంపై నష్టపరిహారం ఇవ్వాలని అదానీ కోర్టులో దావా వేశారు. గతంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లో బ్రాండిక్స్ గార్మెంట్స్ కంపెనీకి ఎకరా ఒక్క రూపాయి చొప్పున వెయ్యి ఎకరాల భూమిని 33 సంవత్సరాలకు లీజుకిచ్చారు. ఇందులో 60 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఎంఒయు కుదుర్చుకున్నారు. నేటికి 20 సంవత్సరాలైనా 20 వేల మందికి కూడా ఉపాధి కల్పించలేదు. మరిన్ని ప్రభుత్వ రాయితీల కోసం బ్రాండిక్స్ పేరును 'అదిస్తాన్'గా మార్చుకున్నది. భవిష్యత్‌లో 'మిట్టల్' స్టీల్‌ప్లాంట్ కూడా భూములు, ప్రభుత్వ రాయితీలు పొంది ఇదే విధంగా చేయదనే గ్యారంటీ లేదు! విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రారంభమై దాదాపు నాలుగు దశాబ్దాలు అవుతున్నా సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోంది? సొంత గనులు వుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అగ్రగామి కంపెనీగా అభివృద్ధి అయ్యుండేది. ఇప్పుడు పెరిగిన ధరలకు అనుగుణంగా టన్ను ఉక్కు ఉత్పత్తికి రూ. 60 వేలు వ్యయం అవుతుంటే, రూ. 50 వేల ఆదాయమే వచ్చి రూ. 10 వేలు నష్టం వస్తున్నది. సొంత ఐరన్ ఓర్ లేకపోవడంతో స్టీల్ తయారీకి 40 శాతానికి పైగా వ్యయం పెరిగింది. ఐరన్ ఓర్ వ్యయం 17 నుండి 18 శాతం, ఉత్పత్తి వ్యయం 67 నుండి 68 శాతం పెరిగింది. దీనితో పాటు విద్యుత్, నీరు తీసుకున్న అప్పులకు వడ్డీలు అధిక భారం అయ్యాయి. సొంత గనులు వుంటే ఇవన్నీ అధిగమించడానికి అవకాశం వుంటుంది. సొంత గనులున్న ప్రభుత్వ సంస్థ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)కు టన్ను ఐరన్ ఓర్ 2022-23 సంవత్సరంలో రూ.4,571 ఖర్చు అవుతుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.9,346 ఖర్చవుతున్నది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు టన్నుకు రూ.4,775 అదనంగా ఖర్చు చేస్తున్నది. ఇటీవల ఈ ఖర్చు మరింత పెరిగింది. దీనిని పరిశీలిస్తే సొంత గనులు వుంటే ఎంత లాభాలు రావడానికి అవకాశం వుందో అర్థమౌతుంది. అలాగే తన సొంత ఉత్పత్తి పెంచుకోవడానికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి, ప్రభుత్వ ఆస్తిని విస్తరించడానికి ఉపయోగపడుతుంది. అలాంటి శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించకుండా ప్యాకేజీ ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు మెరుగులు దిద్ది అమ్మకానికి కుట్రలు చేస్తున్నారనేది తేటతెల్లమౌతుంది. ప్రభుత్వాలున్నది ప్రభుత్వరంగ సంస్థలకు కాపాడడానికా? ప్రైవేట్ పరిశ్రమలను ఉద్ధరించడానికా? అనేది స్పష్టమౌతున్నది. ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలకు ట్రస్టీలుగా వుండి కాపాడాల్సింది పోయి రాజ్యాంగ స్ఫూర్తికే భిన్నంగా ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుంటున్నది. ఆత్మనిర్భర్ భారత్ అంటే ఇదేనా? ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం.. లక్షలాది మందికి ఉపాధినిస్తూ ప్రభుత్వానికి డివిడెంట్లు అందించే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎందుకు నిధులు కేటాయించడం లేదు? నేడు ప్రైవేట్ కంపెనీల మీద ఉన్న మోజు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడంలో లేదు. స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి దీర్ఘకాలిక పోరాటం జరుగుతోంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంతో ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌కు నాడు కేంద్ర ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు పెట్టుబడులు పెడితే నేడు రూ. 3 లక్షల కోట్ల స్థాయికి ఎదిగింది. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే ఉత్పత్తి రికార్డు స్థాయిలో చేసింది. బంగారు బాతుని రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలకు పూనుకుంటున్నది. ఫలితంగా స్టీల్‌ప్లాంట్ వెంటిలేటర్‌పైకి వెళ్ళింది. కేంద్ర ప్రభుత్వం దీనిని రక్షించాల్సి వుండగా.. అమ్మకాలైనా జరుపుతాం లేదంటే మూసివేయటానికైనా సిద్ధమని స్వయానా ఆర్థికమంత్రి ప్రకటించారు.

ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోకుండా ప్యాకేజీ ప్రకటించారు. ప్రకటించిన ప్యాకేజీ కొంత ఉపశమనం తప్ప శాశ్వత పరిష్కారం కాదు! స్టీల్‌ప్లాంట్ రక్షణకు చిత్తశుద్ధి వుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వ్యూహాత్మక అమ్మకం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేటట్లు ప్రకటన చేయించాలి. సొంత గనులు కేటాయించాలి. సెయిల్‌లో విలీనం చేయించాలి. ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ (వి.ఆర్.ఎస్) ప్రతిపాదనను విరమించుకోవాలి. ఏ ఒక్క కాంట్రాక్టు కార్మికుడినీ తొలగించరాదు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి. కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించే చర్యలు చేపట్టాలి. అప్పుడు మాత్రమే స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పూర్వ వైభవం సంతరించుకుంటుంది.

# భూతలస్వర్గం డొల్లతనం!

ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. ఆకాశాన్నంటే భవనాలు, బహుళ జాతి సంస్థలు, మంచి ఉద్యోగాలు, భారీ వేతనాలు, అద్భుతమైన జీవితంగా అమెరికా గురించి మధ్యతరగతి జీవుల ఊహలు. అక్కడి పరిస్థితులు ఈ ఊహలకు భిన్నంగా ఉన్నాయి. అక్కడి పేదరికం, సంపద కేంద్రీకరణ, అప్పులు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉద్యోగాల తొలగింపు ఆ దేశ వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతూ దాని మేడిపండు స్వభావాన్ని వెల్లడి చేస్తున్నాయి.

భూతల స్వర్గంగా ప్రచారం చేయబడుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాలపై ఆధారపడి కొనసాగుతున్నది. ప్రపంచంలో ఏ దేశంలో లేని సంపద అసమానతలు అమెరికాలో ఉన్నాయి. ఇది 1920 నుండి ఎన్నడూ లేనంత స్థాయిలో నేడు ఉంది. గత 30 సంవత్సరాల్లో అగ్రశ్రేణి 1 శాతం ప్రజల సంపదలో 21 ట్రిలియన్ల (1 ట్రిలియన్ లక్ష కోట్లు) డాలర్లు పెరిగితే, దిగువ సగం మంది ప్రజలు 9 వందల బిలియన్ల డాలర్ల సంపదను కోల్పోయారు. ఐరోపా కన్నా అమెరికాలో ధనిక, పేదల మధ్య అంతరం వేగంగా పెరిగిందని ఇంపీరియల్ కాలేజీ బిజినెస్ స్కూల్లో ఫైనాన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అధ్యయనం ప్రధాన రచయితలలో ఒకరైన డాక్టర్ క్లారా మార్టినెజ్-టోలెనాడో అన్నారు. 1980 నుండి సంపద అంతరం గురించి చూస్తున్నాము. అమెరికాలోని అగ్రశ్రేణి 1% వారి సంపద ఐరోపా కంటే ఎక్కువ పెరిగింది. ఒక మాటలో చెప్పాలంటే అమెరికాలో ధనవంతుల పేదల మధ్య అంతరం చాలా ఎక్కువైంది. అమెరికాలో ధనవంతుల- పేదల మధ్య సంపద అంతరాన్ని తెలియ చేసే మరో అంశం కార్మిక అసమానత. శ్రామికవర్గ వేతనాలు తక్కువగా, శ్రమతో సంబంధం లేని వేతనాలు ఎక్కువగా ఉండటం.

2019 లెక్కల ప్రకారం అమెరికాలో 10.5% మంది పేదలు ఉన్నారు. ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోషియేషన్ ప్రచురించిన 2023 అధ్యయనం ప్రకారం అమెరికాలో మరణాలకు పేదరికం ప్రధాన కారణంగా ఉంది. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షల మంది మరణిస్తున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలు యుక్త వయస్సులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అమెరికా ఆహార ధాన్యాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నా, ఆ దేశంలో ప్రజలు ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. 2023లో దాదాపు 13.5% కుటుంబాలు ఆహార అభద్రతలో ఉన్నాయి. 2019లో జరిగిన అధ్యయనంలో గ్రాడ్యుయేట్ లోపు విద్యార్థులలో 40% మంది ఆహార అభద్రతలో ఉన్నారు. కోవిడ్-19 సమయంలో అమెరికా కుటుంబాలకు ఆహార అభద్రత రెట్టింపు అయ్యింది. ఇది చిన్నపిల్లలు ఉన్న కుటుంబాల్లో అధికంగా ఉంది. 2020 నవంబర్ సేకరించిన హౌస్ హోల్ సర్వే డేటా ప్రకారం 2.6 కోట్ల మంది వయోజనులు (అంటే వయోజన జనాభాలో 12%) వారం రోజులుగా ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. కొన్ని సంస్థలు అభద్రతలో ఉన్న కుటుంబాలకు ఆహారాన్ని అందిస్తున్నాయి అంటే ఏ స్థాయిలో ఆహార సమస్య ఉందో అర్థమవుతుంది. అమెరికాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. 2023లో నిరుద్యోగ రేటు 3.9% ఉంటే 2024లో 4.1 శాతానికి పెరిగింది.

లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉద్యోగుల తొలగింపు స్థిరంగా కొనసాగుతున్నది. 2001 నుండి 2019 వరకు ప్రతి సంవత్సరం 2 కోట్లకు పైగా ఉద్యోగులు తొలగించబడ్డాయి. 2020 మార్చి, ఏప్రిల్ నెలల్లో కోవిడ్ కారణంగా రికార్డు స్థాయిలో తొలగింపులు జరిగాయి. 2024 జనవరి నుండి అక్టోబర్ వరకు కోటి 60 లక్షల, 40 వేల మంది ఉద్యోగుల తొలగింపు జరిగింది. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ భృతి ప్రయోజనం పొందుతున్నవారు 18 లక్షల, 70 వేల మంది. 2024 డిసెంబర్ లో కొత్తగా నిరుద్యోగ భృతి కోరుతూ 2 లక్షల, 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అమెరికా వ్యవసాయ నివేదిక ప్రకారం 2022తో పోలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు 11% పైగా పెరిగాయి. కొన్ని వస్తువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గుడ్డు ధర 4.8%, బీఫ్ మాంసం 3% కంటే ఎక్కువ పెరిగాయని చెబుతున్నారు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తానంటున్నారు. ఇదే జరిగితే ధరల పెరుగుదల ఇంకా ఎక్కువగా ఉంటుందని ప్రజలు భయపడుతున్నారు. వాటర్ గైడ్స్ చేపట్టిన సర్వేలో నిత్యావసరాల కోసం అవుతున్న ఖర్చులు తమ జీవితాలను తారుమారు చేస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల తొలగింపు, కొత్త ఉద్యోగాలు రాకపోవడంతో చేతిలో చిల్లిగవ్వ ఉండటం లేదని, ఆర్థిక ఒత్తిడి వల్ల మానసిక వేదనకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు ఆర్థిక అంశాల ఒత్తిడికి ప్రధాన కారణంగా ఉంది. యువకుల్లో ఈ ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎంత డొల్లతనమో దాని అప్పులే తెలియజేస్తున్నాయి. తాజా లెక్కల (27 సెప్టెంబర్ 20-24 వరకు) ప్రకారం అమెరికా చేసిన అప్పులు 36 ట్రిలియన్ (36 లక్షల కోట్ల డాలర్లు) డాలర్లు. భారత కరెన్సీలో 3,035 లక్షల కోట్ల రూపాయలు. 2024లోనే 2 లక్షల డాలర్ల అప్పు చేసింది. ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. రిపబ్లిక్ పార్టీ లేక డెమొక్రాటిక్ పార్టీ అయినా దేశ గుత్తపెట్టుబడిదారుల, సంపన్న వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. దాని ఫలితమే అమెరికాలో సంపద వ్యత్యాసాలకు, పేదరికానికి, నిరుద్యోగానికి, అధిక ధరలు, అప్పులకు కారణంగా ఉంది. వీటికి పరిష్కారం అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ఆ దేశ, వెనుకబడిన దేశాల ప్రజలు ఉద్యమించటమే.

# భగ్న ప్రేమికురాలు సురయ్యా


ఆమె అందంలో అప్సరస. ఆమెది గంధర్వ గానం. ఒకనాడు హిందీ సినీ చిత్ర సీమను మకుటం లేని మహా రాణిగా ఏలింది. నిర్మాతలకు కల్పవృక్ష మైంది. నాటి యువకుల హృదయ సామ్రాణిగా నిలిచింది. అత్యంత పారితోషికం తీసుకునే కథానాయకురాలిగా ఉంటూ, ఒక హీరో ప్రేమను చూరగొని, ప్రేమకు మతాలు అడ్డు గోడలైన కారణంగా సినీ జీవితాన్ని వదులు కోవడం కాకుండా, జీవితాంతం అవివాహిత గా ఉండి పోయింది భగ్న ప్రేమికురాలు. ఆమెనే అలనాటి అందాల తార, గాయని సురయ్య. తెరమీద అభినయించే నటీనటులకు గాయనీ గాయకులు నేపథ్యగానాన్ని అందించే ప్రక్రియ ఇంకా ఆరంభంకాని దశలో అందం, అభినయం, సుమధుర గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఏకైక విదూషీమణి సురయ్య. నాలుగో దశకంలో బాలీవుడ్‌ను సురయ్యా, నూర్జహాన్‌లనే ఇద్దరూ నట గాయనీ మణులు ఏలేవారు. అప్పటికీ నూర్జహాన్ అనే వర్సటైల్ సింగర్ కమ్ యాక్టరెస్ ఉన్నా అందంలో మాత్రం సురయ్యదే పైచేయి. దేశ విభజన తర్వాత నూర్జహాన్ పాకిస్తాన్‌కు వెళ్లిపోగా, సురయ్యకు తిరుగు లేకుండా పోయింది. 1946 నుంచి 1950 వరకు సురయ్య మకుటంలేని మహారాణిలా బాలీవుడ్‌లో చెలామణి అయింది. 1940వ దశకంలో ఆమె హిందీ తెరపై ఒక సూపర్ స్టార్ అనిపించు కోవడమే కాకుండా నాటి యువకులకు ఓ ఆరాధ్య దేవత. రేడియో కార్యక్రమంలో పాడుతుంటే, ఆమె గురించి తెలుసుకుని నాటి ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్ ఆమెను హిందీ వెండి తెరకు పరిచయం చేశాడట. మీర్జా గాలిబ్' లో ఆమె చౌద్వీన్ పాత్ర పోషించడమే కాకుండా ఆమె పాడిన గాలిబ్ గజళ్ళు విని, చిత్రానికి చూసి నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆమెను "నీవు గాలిబ్ ను పునరుజ్జీవింప చేశావు" అని ప్రశంసించారట. జూన్ 25, 1929లో లాహోర్ నగరంలో జన్మించిన సురయ్య జమాల్ షేక్ చిన్నప్పుడే ముంబాయిలో ఉంటూ కర్దార్ ఫిలిం కంపెనీలో పని చేస్తున్న తన మేనమామ దగ్గరకు వచ్చిన సందర్భంలో, ఆమె సినిమాల్లోకి రావడం యాదృచ్ఛికంగానే జరిగింది. ఓసారి తన అంకుల్‌తో కలిసి తాజ్‌మహల్ సినిమా షూటింగ్‌కు వచ్చిన సురయ్యకు అనుకోకుండానే అందులో ముంతాజ్ మహల్ పాత్ర దొరికింది. పసితనపు ఛాయలు వీడని ఆమెతో శారద సినిమాలో ఓ పాట పాడించి పెద్ద సాహసమే చేశాడు ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్. ఆ పాట భారతదేశ మంతటా మారుమోగింది. దాంతో సురయ్య ఓవర్ నైట్ లో స్టార్ అయింది. మధురాతి మధురంగా గానం...అద్భుతమైన నటన..పాలరాతి శిల్పం లాంటి



అందమైన సురయ్య, క్రమేణ నిర్మాతల పాలిటి కల్పవృక్షమయ్యిందంటే అతిశయోక్తి కాదు. 1945 నుండి 1961 దాకా అత్యధిక పారితోషికం తీసుకున్న నటి సురయ్య. తర్వాత సురయ్య వరుసగా సినిమాలలో నటించింది. ఫూల్, విద్య, జీత్, దాస్తాన్, సనమ్, అఫ్సర్ వంటి సినిమాలు సురయ్యకు పేరును, నిర్మాతలకు డబ్బును తెచ్చిపెట్టాయి. నటుడు దేవానంద్ ను సిఫార్సు చేసి, ప్రోత్సాహాన్ని అందించింది. అయన సరసన చాలా చిత్రాలలో నటించి, ఉత్తమ జంటగా గుర్తింపు పొందింది. 1948లో వచ్చిన ప్యార్ కీ జీత్, 1949లో వచ్చిన బడీ బెహన్, దిల్లగీలు బాక్సాఫీసును బద్దలు కొట్టాయి. సొహ్రబ్ మోదీ దర్శకత్వంలో వచ్చిన మీర్జా గాలిబ్ సినిమా సూపర్ హిటయ్యింది. ఆ సినిమా రెండు జాతీయ అవార్డులను కూడా గెల్చుకుంది. సినిమా చూసిన నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సురయ్యను ఎంతగానో అభినందించారు. అలా తిరుగులేని నటిగా, గాయనిగా పేరు ప్రఖ్యాతులు గడించిన సురయ్య 34 ఏళ్ల వయసుకే ప్రేమ వైఫల్యం కారణంగా అర్ధాంతరంగా సినిమాల్లోంచి తప్పుకుంది. 1946 లో అన్ మోల్ షడీ చిత్రానికి అవార్డు పాటు 1954- మీర్జా గాలిబ్" ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్, 1996- స్క్రీన్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డ్, 1998- ప్రధాని వాజ్ పేయ్ చేతుల ద్వారా సన్మానం, సాహిత్య అకాడమీ అవార్డ్ ఫార్ హర్ పార్టిసిపేషన్ ఇన్ మీర్జ గాలిబ్ బిమల్ రాయ్ మెమోరియల్ అవార్డ్- 1999, దాదాసాహెబ్ ఫాల్కే అకాడెమీ అవార్డ్-2003, బెస్ట్ ఆన్ స్క్రీన్ బ్యూటీ ఇన్ 100 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఇండస్ట్రీ విత్ ఎత్నిక్ లుక్ అవార్డ్ - 2013 (మరణానంతరం) సొంతం చేసుకుంది. 2013 మేలో కేంద్ర ప్రభుత్వం ఆమె పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. నాలుగు పదుల వయస్సు దాటిన తరువాత దేవానంద్ కు నాటి ప్రముఖ గాయని, నటి సురయాతో కలసి నటించే అవకాశం వచ్చింది. అప్పట్లో దేవానంద్ కంటే కూడా సురయ్యకే స్టార్ డమ్ ఎక్కువగా ఉండేది. నిర్మాతలు, దర్శకులు కూడా అలాగే భావించేవారు. కథల్లో కూడా ఆమె పాత్రలకే ప్రాధాన్యం ఉండేది. వారిద్దరూ కలసి పలు చిత్రాల్లో నటించారు. దేవానంద్, సురయ్య 1948 నుంచి 1951 మధ్య ఆరుచిత్రాలలో కలిసి నటించారు. విద్య (1948), జీత్ (1949), షాయిర్ (1949), అఫ్సర్ (1950), నిలి (1950), దో సితారే (1951), సనమ్ (1951) లాంటివి బాక్సాఫీస్ హిట్ అయ్యాయి. విద్య (1948) చిత్రం లోని కినారె కినారె చలె జాయెంగె పాట చిత్రీకరణ సమయంలో పడవ మునిగినప్పుడు, నీటిలో పడి మునిగి పోతున్న సురయ్యను దేవానంద్ రక్షించి ఆమెను ప్రేమించాడు. జీత్ చిత్రం చిత్రీకరణ సమయంలో దేవ్ ఆనంద్ తన ప్రేమ వ్యక్త పరిచాడు. కొన్నాళ్ళ పాటు వారి ప్రేమ వ్యవహారం రహస్యంగానే ఉండింది. అయితే వీరి ప్రేమకు సురయ్య తల్లి సానుకూల మయినా, హిందువయిన దేవానంద్ తో పెళ్లేమిటని సురయ్య అమ్మమ్మ తీవ్రంగా నిరసించింది. దేవ్ ఫోన్ చేస్తే పరుషంగా మాట్లాడి, దేవ్ మనసును గాయ పరిచింది. అయినా దేవ్, దివేచా అనే సినీఛాయా చిత్రకారుడి ద్వారా సురయ్యాకు 3000 రూ.లు ఖరీదు చేసే వజ్రపుటుంగరాన్ని పంపితే సురయ్య మహదానంగా స్వీకరిస్తే, తన కథ సుఖాంతమని భావించాడు దేవ్. చనిపోతామని బెదిరించి, సురయ్య ప్రేమకు ఆమె బంధుగణం అడ్డు వచ్చింది. భగ్న హృదయురాలైన సురయ్య, దేవ్ పంపిన ఉంగరాన్ని సముద్రంలో విసిరేసింది. అలా తన ప్రేమను చంపుకుంది. దో సితారె (1951) వీరిరువురూ కలిసి నటించిన చివరి చిత్రం. దో సితారే సినిమా తరువాత ఎన్నడూ వారిద్దరూ కలసి నటించలేదు. సురయ్య జీవితాంతం అవివాహత గానే మిగిలి పోయింది. తనను ప్రేమించిన దేవానంద్ ను వలచిన ఆమె మరొకరితో జీవితాన్ని పంచుకోలేక పోయింది. వివాహం చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగానే గడిపి, సురయ్య తన 75వ సంవత్సరంలో (2004) ముంబాయిలో కన్ను మూసింది. సురయ్య జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం ఓ తపాలా బిళ్ళని విడుదల చేసింది.

# తెలుగువారి హస్తభూషణం

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య సాధనే ఏకైక లక్ష్యంగా, అఖండ భారతావనిలో అడుగిడిన శ్వేత జాతీయులు, మొదటగా ప్రారంభించింది వ్యాపారమే. అయితే ముందు వ్యాపారం చేయడానికి, అనంతరం అధికారం చెలాయించడానికి. ఇక్కడి భాషలు రావు. స్థానికలకు భాష వారికి అర్థమయ్యేది కాదు, అలాగే వారి భాష ఈ దేశస్తులకు బోధపడేది కాదు. వ్యాపారం, పరిపాలన అవసరాల దృష్ట్యా, ఆంగ్ల అధికారులు మెలమెల్లగా స్థానికుల భాషల పదాలను తమ భాషలోని తర్జుమా చేసుకోవడం ప్రారంభించారు. ఈ క్రమం లోనే తెలుగు పదాలను అర్థం చేసుకుంటూ, తర్జుమా చేసుకున్నారు. తద్వారా నిఘంటువులు తయారు చేశారు. అలా1818లో విలియం బ్రౌన్ తొలి తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు తయారు చేశాడు. జాన్ కార్నిక్ మారిస్ అనే వ్యక్తి ఇంగ్లీషు తెలుగు నిఘంటువు తయారు చేశాడు. 1821లో క్యాంప్ బెల్ ఇలాంటిదే ఇంకో నిఘంటువు తయారు చేశాడు. తరువాత సీ.పీ. బ్రౌన్ దొర ఇంకో నిఘంటువు 1852 లో (ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి సరిగ్గా అయిదేళ్ల ముందు) తయారు చేశాడు. చాలా మంది తెల్ల అధికారులు ద్విభాషలను తెలిసిన వారినే పెట్టుకున్నారు. అయితే అందరికీ రెండు భాషల్లో అంత ప్రావీణ్యం ఉండక పోవడం సహజమే. వారి అనువాదం అంత కచ్చితంగా ఉండేది కాదు. ఈ సమస్యను సాధ్యమైన రీతిలో అధిగమించడానికి ఆచార్య పాలూరి శంకరనారాయణ విశేష కృషి చేశారు. తొలి ఇంగ్లీష్, తెలుగు నిఘంటువును రూపొందించాడు. ఆచార్య పాలూరి శంకరనారాయణ భాషావేత్త, నైఘంటికుడు, సంస్కృతాంధ్ర పండితుడు, రాయల్ ఏషియాటిక్ సొసైటీ సభ్యుడు. శ్రీకాకుళంలో జన్మించి, మున్సిపల్ హైస్కూల్ లో చదివి, అక్కడే కొంతకాలం ఉపాధ్యాయునిగా పని చేశారు. తర్వాత మద్రాసులో ప్రెసిడెన్సీ కళాశాలలో గణిత శాస్త్ర ఆచార్యుని గా, మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రధాన పరీక్షల అధికారిగా కూడా పని చేశాడు. కొచ్చిన్ యువ రాజులు, యుక్తవయసులో ఉన్న పిఠాపురం రాజా వంటి వారికి విద్యాబోధన చేశాడు. శంకర నారాయణ రచించిన తెలుగు - ఇంగ్లీషు, తమిళం-ఇంగ్లీషు నిఘంటువు చాలా ప్రసిద్ధి చెందినది. శంకర నారాయణగా పేరొందిన ఆయన పూర్తిపేరు పాలూరి శంకరనారాయణ శ్రేష్ఠి. ఆయన తయారు చేసిన తొలి ఇంగ్లీషు తెలుగు నిఘంటువు పేరే శంకర నారాయణ నిఘంటువు. తన జీవిత కాలంలో ఆయన తమిళనాడు రాజధాని మద్రాసు, ఒరిస్సాలోని గంజాం, జయపురం, మన రాష్ట్రంలోని విజయనగరం, పిఠాపురం, నూజివీడు, నెల్లూరు, కేరళలోని కొచ్చి లను సందర్శించాడు. రాచబిడ్డలకు చదువులు చెబుతున్నప్పుడే ఆయన వారి సౌలభ్యం కోసం ఇంగ్లీషు పదాలు, వాటి తెలుగు అర్థాల జాబితాను తయారు చేశాడు. తరువాత దాన్నే వ్యవస్థీకరించి, ఇంగ్లీషు తెలుగు నిఘంటువుని తయారు చేశాడు. అంతే కాదు, ఆయన తమిళ - ఇంగ్లీషు, ఇంగ్లీషు - తమిళ నిఘంటువులను కూడా తయారు చేశాడు. 1900 ప్రాంతంలో తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు కూడా తయారు చేశాడు. ఆయన తయారుచేసిన తెలుగు నిఘంటువు 1897లో ప్రచురితమైంది. ఆయన బతికుండగానే అయిదు ముద్రణలకు నోచుకుంది. ప్రతి ముద్రణకీ కొత్త పదాలను కలిపారు. ఆయన 1924-25 ప్రాంతంలో చని పోయాడు. ఆ తరువాత 1927 లో గిడుగు సీతాపతి, 1951 లో చిలుకూరి నారాయణ రావు, తరువాత వేదం లక్ష్మీనారాయణ కొత్తకొత్త పదాలను జోడించారు. 1953 లో నారాయణ అయ్యర్ దీనిని పరిష్కరించారు.



ఇలా 1897 నుంచి 1953 వరకూ పదకొండు సార్లు పునర్ముద్రణ పొందింది ఈ నిఘంటువు. ఇప్పటికీ ఈ నిఘంటువుయే చాలా చోట్ల ప్రామాణికం. తరతరాల విద్యార్థులకు ఇది హస్త భూషణంగా నిలిచింది. 2004 అక్టోబరులో విజయవాడకు చెందిన విక్టరీ పబ్లిషర్స్ దీన్ని మళ్లీ ముద్రించారు. ఆగస్టు 2005 నాటికి మలి ముద్రణ అవసరమైంది. మళ్లీ 2006, 2007లలో పునర్ముద్రించాల్సి వచ్చింది. కోస్తా, తమిళనాడుల్లో ఆంగ్ల భాష నేర్చుకోవడంలో ఆయన పాత్ర అనన్య సామాన్యం. ఆయన పేరుతోనే ఆయన వ్రాసిన నిఘంటువు పేరొందింది. ఇప్పటికీ శంకరనారాయణ నిఘంటువు అంటే ప్రామాణికమే. ఎస్.రామానుజం చెట్టియార్ ప్రోత్సాహంతో రూపొందిన ఈ తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు మొదటి సారిగా 1900 సంవత్సరంలో మద్రాసు నుండి ప్రచురించ బడింది. తరువాతి కాలంలో అంటే 1927 వరకు చివరి సారిగా ముద్రించారు. దీనిని వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రులు 1953లో తిరిగి ముద్రించ తల పెట్టగా, ఎస్.నారాయణ అయ్యం గార్, వేదం లక్ష్మీ నారాయణ శాస్త్రి అశేష కృషి చేశారు. అలా సదరు సమగ్ర ప్రచురణ 31 జనవరి, 1953లో ప్రచురించ బడింది. ఇది 'ఆసియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్' వారు 2003 సంవత్సరంలో మద్రాసు, న్యూఢిల్లీ నుండి ప్రచురించబడింది.

# కమలం... అదిరిపోయే వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

స్థానాలనే గెలివాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల సారథ్యంలో బీజేపీ నేతలు జనాల్లోకి పార్టీ తీసుకెళ్లేందుకు శ్రమిస్తున్నారు. త్వరలో జరగబోయే శాసనమండలి, గ్రామ పంచాయతీ ఎన్నికలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారుశాసనమండలిలో బలం పెంచుకునేలా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. త్వరలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు కైవసం చేసుకునేందకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ సెగ్మెంట్లకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్, ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకిత ఉందనే ప్రచారాన్ని మొదలుపెట్టింది. మంచి అవకాశాన్ని వదులుకోవద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులతో చెప్పుకొస్తుంది.మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించేలా శాయశక్తులా కష్ట పడాలని అధిష్టానం కోరుతున్నది. అంతే కాకుండా వారం రోజుల్లో ప్రచార కమిటీలు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా బాధ్యులను నియమించుకునేందకు కసరత్తు కూడా ప్రారంభించనుంది. కాగా.. పార్టీ తరఫున ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పులి నరోత్తం రెడ్డి, కరీంనగర్- నిజామాబాద్ ? ఆదిలాబాద్- మెదక్ టీచర్ సెగ్మెంట్ కు ముల్క కొమురయ్య పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే.



అభ్యర్థులంతా తమ నియోజకవర్గాల పరిధిలో ప్రచారం మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పటికే.. టీచర్లు, గ్రాడ్యుయేట్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే బీజేపీ అభ్యర్థుల విజయం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే పలు సార్లు బీజేపీ సమావేశాలు నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లతో సమావేశింది. బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేదంర్, కాసం వెంకటేశ్వర్లు, మనోహర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, తదితర కీలక నాయకులతో సమావేశం నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకెళ్తోంది.

# సంజయ్ టార్గెట్ గద్దరా... ఈటెలా?

**హైదరాబాద్ :** తెలంగాణ గట్టుపై ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఏడాది కాలంగా నడుస్తోన్న ట్రయాంగిల్ పొలిటికల్ ఫైట్‌లో భాగంగా ప్రతీ టాపిక్‌ను టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మార్చేస్తున్నారు నేతలు. ఇప్పుడు లేటెస్ట్‌గా గద్దర్‌కు పద్మ అవార్డుపై నైజాం గడ్డ మీద హైవోల్టేజ్ పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. గద్దర్‌కు ఎందుకు పద్మ అవార్డు ఇవ్వరంటూ కేంద్రాన్ని..సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తే..సెంట్రల్ మినిస్టర్ బండిసంజయ్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి తూటా పేల్చేశారు. గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం..ఆయన మావోయిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి, ఎంతోమంది చావులకు కారణమయ్యాడు అంటూ బాంబ్ పేల్చారు. బరాబర్ నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు అవార్డు ఇచ్చేదే లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో గద్దర్ సెంట్రిక్‌గా బండి సంజయ్ కామెంట్స్ బేస్‌గా తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది.గద్దర్‌కు పద్మ అవార్డులపై బండి సంజయ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా కంటిన్యూ అవుతున్నాయి. సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే సంజయ్ మాట్లాడారా లేదా ఏదైనా వ్యూహం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వబోమన్న సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అస్త్రంగా మలుచుకుంటోంది.గద్దర్‌కు అవార్డు ఇవ్వరు కానీ..వామపక్ష భావజాలం ఉన్న ఈటలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇస్తారు..పైగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్ పేరును పరిశీలిస్తారా అంటూ ..హస్తం పార్టీల నేతలు గళమెత్తుతున్నారు. దీంతో గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఏమో గానీ..అటు ఇటు తిరిగి ఈటలకు బాణం ఎక్కుపెట్టినట్లైందన్న టాక్ వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వ్యాఖ్యలకు సమాధానంగా బండి సంజయ్ మాట్లాడిన మాటలు..బీజేపీలోని ముఖ్యనేతకు తాకాయన్న చర్చ జరుగుతోంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కసరత్తు క్లైమాక్స్‌కు చేరింది. స్టేట్ ప్రెసిడెంట్‌గా ఈటల రాజేందర్ పేరు దాదాపుగా కన్ఫామ్ అయిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఈటలకు గుచ్చుకుంటున్నాయట. అనుకోకుండానో..లేక గద్దర్‌కు



అవార్డు ఇవ్వబోమని చెప్పే ఫ్లోలోనో..నకలైట్ భావజాలం అని బండిసంజయ్ ప్రస్తావించడం ఈటలకు హెడెక్‌గా మారిందట. ఈటల రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముందు నుంచి వస్తున్న అడ్డంకి ఆయన రాజకీయ నేపథ్యమే. అదే వామపక్ష భావజాలం.రాజకీయాల్లోకి వచ్చే కంటే ముందు ఈటల, ఆయన భార్య జమున ఖఆూజలో పనిచేశారని చెప్తుంటారు. దీన్నే సాకుగా చూపి ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు దక్కకుండా ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న నేతలు అడ్డుకుంటున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. ఇదే టైమ్‌లో సంజయ్ పేల్చిన బాంబ్ ఇంటా..బయట పొగ లేపుతోందట. కాంగ్రెస్ ఈటల నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ బీజేపీని, సంజయ్‌ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తుంటే..బండిసంజయ్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చే క్రమంలో..ఈటలకు బాణం ఎక్కుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది.సంజయ్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పటివరకు సంజయ్ హిందువుల ఓటు బ్యాంక్ పోలరైజేషన్‌పైనే మాట్లాడుతూ వచ్చారు. ఇప్పుడు గద్దర్ విషయంలో చేసిన వ్యాఖ్యలు నక్సల్స్‌ను వ్యతిరేకించేవారిని తమవైపునకు తిప్పుకునేలా ఉన్నాయని అంటున్నారు. చాలామంది కాంగ్రెస్ నేతల తండ్రులను నక్సల్స్ చంపారని చెబుతున్నారు.మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి లాంటి నేతలు నక్సలైట్ల కాల్పుల్లో చనిపోయిన విషయం మర్చిపోవద్దంటున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ నేతలే కాదు..చాలా మంది అమాయకులు, హిందుత్వ భావజాలం ఉన్న వ్యక్తుల చావులకు కారణమైన..నక్సల్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.సంజయ్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం ఏంటన్న దానిపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వడాన్ని ఓ వర్గం బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారన్నది ఓపెన్ సీక్రెట్. ఆ నేతలకు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు అస్త్రంగా మారాయి. వామపక్ష ఐడియాలజీ ఉన్న ఈటల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఎలా ఇస్తారని పార్టీలో ఇంటర్నల్‌గా వాయిస్ వినిపిస్తున్న బీజేపీ నేతలకు, కాంగ్రెస్ నేతల టోన్ కూడా యాడ్ అవుతుందన్న చర్చ నడుస్తోంది.అయితే తాను చేసిన వ్యాఖ్యలు ఈటలకు తాకేలా ఉన్నాయన్న చర్చ నేపథ్యంలో బండిసంజయ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గద్దర్ నక్సలైట్‌గా పనిచేశారని..ఈటలది వామపక్ష భావజాలమని.. అవి రెండు వేర్వేరు అని చెప్పుకొస్తున్నారు సంజయ్. ఈటల రాజేందర్ మావోయిస్టు కాదని..కమ్యూనిస్టు భావజాలం వేరు..మావోయిస్టుగా చేయడం వేరని క్లారిటీ ఇస్తున్నారు.ఏది ఏమైనా సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఉన్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. గద్దర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు రేవంత్ రెడ్డికి నేరుగా కౌంటర్ ఇవ్వగా ఇన్ డైరెక్ట్‌గా సొంత పార్టీలో అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఈటలకు కూడా తాకాయని అంటున్నారు. అంతేకాదు గద్దర్‌కు అవార్డు ఇవ్వబోమని చెప్పి..నక్సలైట్ల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కాంగ్రెస్ నేతల కుటుంబాల మనసు గెలుచుకున్నారని అని కూడా చర్చించుకుంటున్నారు. సంజయ్ కామెంట్స్‌పై మాత్రం గద్దర్ అభిమానులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. బండి వ్యాఖ్యలకు సపోర్ట్ చేసే వారు కూడా ఉన్నారు. అయితే గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందో..ఎన్నాళ్లో పొలిటికల్ హాట్ టాపిక్‌గా కొనసాగుతుందో చూడాలి మరి.

# కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ బుగ్గకారు కోసమేనా

**నల్గొండ :** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఆయనేం మాట్లాడినా ఆయన మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఉంటుంది సీన్. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి.. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ రాగం పాడుతున్నారు. పైగా సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగుండే అని ప్రజలు అంటున్నారని మెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలకు పెట్టిన రూల్స్‌పై ఓపెన్‌గానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు ఎమ్మెల్యే అసమ్మతి రాగం వెనుక ఆంతర్యం ఏంటన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మంత్రివర్గంలో చోటు కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఈ ఎమ్మెల్యే..ఎంతకీ క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ కాకపోవడంతో ఫ్రస్టేషన్‌లోనే అలా మాట్లాడి ఉంటారులే అని కాంగ్రెస్ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారు.వ్యాఖ్యలు, ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ పొలిటికల్ అట్రాక్షన్‌గా నిలిచే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా అధికారిక కార్యక్రమంలో, అందులోనూ ప్రజల సమక్షంలో బహిరంగంగానే సొంత ప్రభుత్వంపై సున్నతంగా విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన నేపథ్యంలో తన నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క పథకానికి కూడా సరిగ్గా న్యాయం చేయలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామాల్లో ప్రజలు తమ ప్రభుత్వాన్ని తిడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదంటున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గ్రామ సభల్లో కూడా జనాలు అధికారులను నిలదీశారని రాజగోపాల్



రెడ్డి..గుర్తు చేయడం మరింత చర్చనీయాంశమవుతోంది.రైతు బంధును 15వేలకు పెంచి ఇస్తామని..కూడా కొంత దుమ్మి కొట్టామంటూ మరో సెటైర్ వేశారు రాజగోపాల్ రెడ్డి. దానికి కారణం మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులంటూ కవరింగ్ చేసే ప్రయత్నం చేశారు. మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి, వాటికి పెట్టిన రూల్స్ గురించి కూడా ఎద్దేవా చేస్తూ మాట్లాడారు.రైతు కూలీలకు 12 వేలు ఇచ్చే స్కీమ్ కు రూల్స్ ఎందుకు పెట్టారో అర్థం కావట్లేదన్నారు రాజగోపాల్ రెడ్డి. చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు బంధు రాలేదని.. ప్రభుత్వాన్ని తిడుతున్నారని చెప్పారు. రుణమాఫీ చేసిన తర్వాత కూడా కేసీఆర్ పాలనే బాగుండే అని మెచ్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వ పథకాలపై సెటైర్లు వేయడం..కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని చెప్పడం పొలిటికల్ హాట్ టాపిక్ అవుతోంది. కావాలనే అలా మాట్లాడారా? లేదంటే ఫ్లోలో మాట్లాడారో కానీ.. ప్రభుత్వ పథకాల పేర్లు కూడా అధికారులను అడిగి పలకటం, వివరాలు కూడా పదే పదే అడగటం, ప్రభుత్వ పెట్టిన నిబంధనలను వ్యతిరేకించటం ఆసక్తికరంగా మారింది. మంత్రి వర్గంలో చోటు కోసం ఎదురుచూస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..కాంగ్రెస్ అధిష్టానం ఆ ఊసే ఎత్తకపోవడంతో ఫ్రస్టేషన్‌లో ఉండి అలా మాట్లాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు అవుతుందో..అయినా తనకు స్థానం దక్కుతుందో లేదోనన్న ఆందోళనలో ఉన్నారట ఆయన. అందుకే ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పరోక్షంగా మెచ్చుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.కొన్ని రోజులుగా రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో బెర్త్ కోసం ఎదురుచూస్తున్న కోమటిరెట్టి రాజగోపాల్ రెడ్డి..మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో వాస్తు మార్పులు కూడా చేపట్టారట. వాస్తు దోషం వల్లే తనకు రాజకీయంగా కలిసి రావడం లేదని భావిస్తున్న ఆయన..పండితుల సూచనలతో క్యాంపు ఆఫీస్‌లోని కొంత భాగాన్ని కూల్చేసి.. తన జాతకం, వాస్తు ప్రకారం మళ్లీ నిర్మిస్తున్నారని తెలుస్తోంది.ఇలా అన్ని విధాగులుగా ప్రయత్నిస్తున్నా.. మంత్రివర్గ విస్తరణ జరక్కపోవడం, జరిగినా తనకు అవకాశం వస్తుందో లేదోనన్న ఆందోళనలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పాలనను మెచ్చుకుంటూ, సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.

## ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్

-మొదటిపేజీ తరువాయి

తరహాలో రాష్ట్రంలోనూ పర్యాటకరంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని తెలిపారు.

**ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్**

హుస్సేన్ సాగర్ పరిసరాల్లోని సంజీవయ్య, ఎన్టీఆర్, ఇందిరా పార్కులను కలుపుతూ ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్, పర్యాటక వలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనుగుణంగా తీర్చిదిద్దాలి. వరంగల్?లోని మేడారం, రామప్ప దేవాలయం, లక్నవరం చెరువులను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. నాగార్జున సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్?లో కేరళ తరహా హౌస్?బోట్ ఏర్పాటు చేస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని అన్నారు.

**ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా**

బౌద్ధ పర్యాటక కేంద్రాల్ని కలుపుతూ సర్క్యూట్‌తో పాటు సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు దగ్గర్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయలని అధికారులకు తెలిపారు. అనంతగిరితో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వసతులు మెరుగుపరచాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయి

-మొదటిపేజీ తరువాయి



కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గురువారం నాడు నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని గుర్తు చేసన ఎమ్మెల్సీ కవిత... 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర అని విరుచుకుపడ్డారు.

## తెలంగాణ పర్యటనకు రాహుల్




-మొదటిపేజీ తరువాయి

పీఠాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్నా సమానత్వం కోసం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని, కుల గణనను ప్రతిపక్షాలు ఎన్ని విధాలుగా అడ్డుకోవాలని చూసిన పూర్తి చేశామన్నారు.ఫిబ్రవరి 5న కులగనన రిపోర్టు క్యాబినెట్ సబ్ కమిటీ కి అందుతుందని, రిజర్వేషన్ల పెంపుపై క్యాబినెట్ లో చర్చిస్తామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దూర దృష్టితో విదేశీ కంపెనీల నుండి పెట్టుబడును సాధించిందని, టిఆర్ఎస్ హయాంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిన వైనాన్ని రియల్టర్లు గమనించాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుందని, బీఆర్ఎస్ మాదిరిగా హామీలు అమలు చేయకుండా తాము వదిలి వేయలేదన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించి ఇప్పటికే ముగ్గురు అభ్యర్థుల పేర్లతో అధిష్టానానికి నివేదిక ఇచ్చినట్లు, రెండు మూడు రోజుల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారంలో సూర్యాపేట జిల్లాలో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సభలో పాల్గొంటారని తెలిపారు.ఇక దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. వైయస్సార్ కు ఉన్నంత అభిమానులు ఎవ్వరికీ లేరని, ఈ విషయం తన వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ అమలు చేస్తే, ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలు సాగిస్తున్నారన్నారు.

## దిగాలుగా పల్లీ రైతులు

**మహబూబ్ నగర్ :** తిను బండారమైన వస్తువైనా ఏదైనా తయారుచేసిన ఆ వస్తువు డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటూ ధరను నిర్ణయించడం తయారీదారుడి హక్కుగా పరిగణిస్తాం. ఇది నిజం కూడా ఇది అందరూ ఒప్పుకుంటారు. ఒక్క రైతు విషయంలో మాత్రం పండించిన పంటకు వ్యాపారస్తులు ధనం నిర్ణయిస్తారు. మార్కెట్లో తయారుచేసిన వ్యక్తికి హక్కు ఉంది.అవసరం ఉంటే కొనండి... లేదంటే మానేయండి అనే విధంగా వివిధ వ్యాపారాల్లో వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఒక్క రైతు విషయానికి వస్తే మాత్రం మీరు పండించిన పంటకు ధర గింతే ? మీకు ఇష్టమైతే ఇవ్వండి లేదంటే తీసుకుపోండి ? అనే విధంగా వ్యాపారస్తులు రైతులతో వాదిస్తున్న దాఖలాలు లేకపోలేదు. నాలుగు నుంచి ఆరు మాసాలు శ్రమించి పండించిన పంట దిగుబడి అంతంత మాత్రమే ఉండి ధరలు కూడా లేకపోవడంతో వేరుశనగ రైతు కన్నీటి పర్వతమవుతున్నారు. రాత్రి పగలు శ్రమించి పండించిన వేరుశనగకు ఆశించిన మేరకు ధరలు లేకపోవడంతో రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. పల్లి కొనుగోలు చేయు సమయంలో అధిక ధరకు విక్రయించిన వ్యాపారస్తులు, రైతు విక్రయించినప్పుడు వ్యాపారస్తులు కొనే సమయంలో మాత్రం ధర ఎందుకు లేదని రైతుకు ఎప్పటికీ దొరకని సమాధానంగా ప్రశ్న మిగిలిపోతుంది. మహబూబ్ నగర్ మార్కెట్ యార్డ్ కు చాలా ప్రత్యేకత ఉంది. జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి అత్యధికంగా పల్లి ఈ మార్కెట్ యార్డ్ కు చేరుకుంటుంది. రోజు దాదాపు 5000 క్వింటాళ్లు పల్లి ప్రస్తుతం వస్తుంది. మంగళవారం మొత్తం 4848 పల్లి మార్కెట్ కు చేరుకుంది.అత్యధిక ధర 6526 రాగ అత్యల్పంగా దాటిన కేవలం అతి తక్కువ పనికి మాత్రమే రూ 3506 ధర రావడం జరిగింది. అత్యధికంగా పెద్ద మొత్తంలో కొనుగోలు చేయుచున్న పల్లికి రూ 3500 నుంచి రూ 5 వేల మధ్య మాత్రమే ధర పలుకుతుంది. తక్కువ స్థాయిలో మాత్రమే రూ 6600 వరకు క్వింటాల్ కు ధర పలుకుతుంది. దీంతో రైతన్న పెట్టుబడి కూడా రావడం లేదని, ఇలా అయితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పంటను పండిస్తారు... వ్యాపారస్తులు ఎంత చెబితే అంతకు అమ్ముకుంటారు... ఇది మా కర్మ ఇంకా ఏం చేస్తాం అనుకుంటూ వెళ్లిపోతారు.. ఈ దృశ్యాలు, ఆవేదన శ్రమించి పండించిన పంట విక్రయించిన ప్రతిసారి రైతులు కలత చెందుతున్నారు. పల్లి కొనుగోలు చేయుసమయంలో అన్ని విత్తనాలు అందుబాటులో ఉంచిన మాదిరిగానే, పల్లి విత్తనాలు కూడా ప్రభుత్వం అందుబాటులో ఉంచి తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలు అందిస్తే మేలు జరుగుతుందని

# అమెరికా టెక్‌స్టాక్స్ భారీగా పతనం

## ఒక్కరోజులోనే రూ. 51లక్షల కోట్లు క్షీణిత




చైనాకు చెందిన ఎఐ మోడల్ డీప్‌సీక్ టెక్నాలజీ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అంతేకాదు అమెరికా మార్కెట్లను కుదిపేస్తోంది. ఈ చైనా ఎఐ యాప్ కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు బెంబేలెత్తిపోతున్నాయి. యుఎస్ మార్కెట్లో చిప్ కంపెనీ ఎన్‌విడియా విలువ 600 బిలియన్ డాలర్లు (రూ. 51.31 లక్షల కోట్లు) క్షీణించింది. అమెరికా చరిత్రలోనే ఈ కంపెనీకి ఒక్కరోజు అతిపెద్ద పతనం కా వడం గమనార్హం. ఎన్విడియా విలువ 2.90 ట్రిలియన్ డాలర్లకు (రూ.251 లక్షల కోట్లు) తగ్గింది. అంతకుముందు ఇది రూ.302 లక్షల కోట్లకు పైన ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనీస్ స్టార్టప్ డీప్‌సీక్ గురించి హెచ్చరిస్తూ, ఇది అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొలుపు పిలుపు అని అన్నారు. టెక్ కంపెనీ ఎన్విడియా షేర్లు 142.62 డాలర్ల నుండి 118.58 డాలర్లకి పడిపోయాయి. ఎన్విడియా షేర్ల పతనం ప్రభావం అమెరికన్ స్టాక్ ఇండెక్స్ నాస్‌డాక్‌పై కూడా కనిపించింది. నాస్‌డాక్ భారీగా 612.47 పాయింట్లు అంటే 3.07 శాతం క్షీణించింది. రెండో అమెరికన్ ఇండెక్స్ ఎస్ అండ్ పి 500 టెక్ సెక్టార్ 5.6 శాతం పతనమైంది. ఎన్‌విడియా హువాం గ్ సంపద 1 రోజులో రూ.1.79 లక్షల కోట్లు తగ్గింది. సోమవారం అమెరికన్ మార్కెట్‌లో జరిగిన పరిణామాల తర్వాత కంపెనీలు చైనీస్ ఎఐ మోడల్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని ట్రంప్ అన్నారు. చైనీస్ ఎఐ మోడల్‌లు అమెరికన్ కంపెనీల కంటే చాలా చౌకైనవి, ఈ డీప్‌సీక్ పూర్తిగా ఉచిత, ఓపెన్ సోర్స్ ఎఐ మోడల్‌గా ఆదరణ పొందుతోంది. ఇది కాకుండా ఈ చైనా మోడల్‌ను చాలా తక్కువ ఖర్చుతో తయారు చేశారు. అయితే ఎన్విడియా, మైక్రోసాఫ్ట్, మెటా వంటి అమెరికన్ కంపెనీలు ఎఐ మోడల్‌లను తయారు చేయడంలో భారీ పెట్టుబడి పెట్టాయి.

డీప్‌సీక్ కంపెనీ తన ఎఐ మోడల్‌ను కేవలం రూ.48.45 కోట్లతో అభివృద్ధి చేసిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ చైనా ఎఐ యాప్ ఆపిల్ యాప్ స్టోర్‌లో నం.1 స్థానానికి ఎగబాకింది. చైనీస్ కంపెనీ హాంగ్‌జౌ రూపొందించిన ఈ ఎఐ చాట్‌బాట్ డీప్‌సీక్ అత్యధికంగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా మారింది.

ఇది ప్రారంభించిన ఒక వారంలోనే ఊపందుకుంది. జనరేటివ్ ఎఐ స్పేస్‌లో చాట్ జిపిటి, ఇతర ప్రత్యర్థి సంస్థలను అధిగమించి అమెరికా, బ్రిటన్, చైనా, ఇండియా వంటి కీలక మార్కెట్లలో యాపిల్ స్టోర్‌లో మొదటి స్థానాన్ని చేజిక్కించుకుంది. అయితే భారత్‌లో గూగుల్ ప్లేలో డీప్‌సీక్ నం.26, చాట్ జిడిపి నం.4 స్థానంలో ఉంది. కానీ వచ్చే రోజుల్లో మార్పులు చోటుచేసుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్ప్లెక్సిటీ వ్యవస్థాపకుడు అరవిం ద్ శ్రీనివాస్ బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తూ, చైనా డీప్‌సీక్‌కు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని, మొదటిసారి చాట్ జిపిటిని ఎవరు అధిగమిస్తారో చెప్పలేమని అన్నారు. మైక్రోసాఫ్ట్ సిఇఒ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పరోక్షంగా స్పందిస్తూ, చైనాలో జరుగుతున్న పరిణామాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉందని అన్నారు.

# కొత్తబడ్జెట్ ఊపునిస్తుందా...?




ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ అనేది భారత ప్రభుత్వం ఆర్థిక నివేదిక. కేంద్ర బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం మాత్రమే కాదు, ఇది జాతీయ అభివృద్ధి కోసం ఒక బ్లూప్రింట్‌ను అందిస్తుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలతో తక్షణ అవసరాలను సమతుల్యం చేస్తుంది. ఇది స్థిరమైన అభివృద్ధి, సామాజిక సంక్షేమం, వ్యూహాత్మక జాతీయ అభివృద్ధికి ప్రభుత్వ నిబద్ధత గురించి కూడా తెలియజేస్తుంది. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది.

కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈసారి పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీట వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్?పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..

తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త తెలిపింది. అది కూడా ఏకంగా రెండు శుభవార్తలు చెప్పడం నిజంగా హర్షదాయకమని చెప్పాలి. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుసార్లు డి ఏ పెంచుతున్న విషయం అందరికీ తెలిసిందే.. అందులో ఒకసారి జనవరిలో.. మరొకసారి జూలైలో.. డీఏ పెంపు జరుగుతూ ఉంటుంది. ఈ రెండు డి ఏ లు కూడా ప్రతి సంవత్సరం పెరుగుతాయి అందుకే ఏడో వేతన సంఘం సిఫారసు మేరకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచడం జరిగింది. అయితే ఇప్పుడు మరొకసారి 2023 కు సంబంధించిన డీఏ జనవరిలో పెరగకుండా మార్చిలో పెరిగింది. అయితే 2023 నుంచే అది అమలులోకి రావడం గమనార్హం. జూలైలో పెరగాల్సిన డిఏ పెంపుపై కూడా త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. ఈ డి ఏ పెంపుతో పాటు ఫిట్మెంట్ ఫ్యాక్టర్ ని కూడా కేంద్రం పెంచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనివల్ల జీతం బాగా పెరుగుతుంది అని ఫిట్మెంట్ ఫ్యాక్టర్ ద్వారా బేసిక్ వేతనం రూ. 18000 నుండి రూ.26 వేల వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం. డి ఏ పెంపు ఫిట్మెంట్ ఫ్యాక్టరీ పై కేంద్రం ఒకేసారి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తాజా సమాచారం. ఇకపోతే 2023 జూలైలో పెరగబోయే డి ఏ నాలుగు శాతం పెరిగింది అంటే అది 42 నుంచి ఇప్పుడు 46 శాతానికి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.. తో భారీగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెరగడమే కాదు వారి కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇవ్వబోతుంది కేంద్ర ప్రభుత్వం. ఇకపోతే వీటితోపాటు కోవిడ్ సమయంలో పెండింగ్లో ఉన్న 18 నెలల డిఏ బకాయిలు కూడా రావాల్సి ఉండగా సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు ఒక్కొక్క ఉద్యోగికి ఈ డబ్బు అందాల్సి ఉంది . ఇప్పుడు దీనిని కూడా విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి..



# కీలక ఖనిజాల మిషన్‌కు రూ.34,300 కోట్లు

జాతీయ ప్రాధాన్యత ఉన్న అరుదైన రాగి, లిథియం, నికెల్, కోబాల్ట్ వంటి 24 కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సీఎం) పేరుతో ప్రత్యేక జాతీయ మిషన్ ఏర్పాటు చేసిం ది. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఈ కీలక ఖనిజాల దిగుమతులను తగ్గించి, స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ మిషన్ ద్వారా వచ్చే ఏడేళ్లలో రూ.34,300 కోట్లు ఖర్చు చేయనున్నట్టు కేంద్ర సమాచార, ప్రసారా ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఇందు లో రూ.18,000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలు, రూ.16,300 కోట్లు ప్రైవేటు సంస్థలు పెట్టుబడు లు పెడతాయన్నారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న వాహనాల్లో దాదాపు 90 శాతం పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలతో నడుస్తూ, పెద్ద ఎత్తున పర్యావరణా న్ని కలుషితం చేస్తున్నాయి. విద్యుత్ వాహనాల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. అయితే ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీలతో పాటు పవన విద్యుత్ కేంద్రాల టర్బైన్లు, విద్యుత్ పరికరాలు, సరఫరాల్లోనూ ఈ ఖనిజాలది కీలక పాత్ర. ప్రస్తుతం మన దేశంలో ఈ ఖనిజ నిక్షేపాలు, నిల్వలు చాలా తక్కువ. ఈ సమస్యను అధిగమించేందుకు దేశ, విదేశాల్లో ఈ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్, ఉత్పత్తి, రీసైక్లింగ్ వరకు అన్ని స్థాయిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభు త్వం ఈ మిషన్ ప్రారంభించింది. విదేశాల్లో ఈ తరహా ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తికి ముందుకు వచ్చే దేశీయ కంపెనీలకు కూడా ప్రభుత్వం సహాయ పడుతుందని వైష్ణవ్ చెప్పారు.

# రెండో రోజు లాభాల్లో భారత స్టాక్ మార్కెట్లు..



భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు గురువారం కూడా లాభాల్లో కొనసాగుతున్నాయి. అయితే కొన్ని రంగాలు మిశ్రమ ఫలితాలను సాధించాయి. ఈరోజు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు కొన్ని నష్టాలతో ప్రారంభమైనా, ఆ తర్వాత పెరిగాయి. ఆటో, ఐటీ రంగాలు నష్టాల్లో ఉండగా, ఇతర రంగాలు లాభాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు బీఎస్ఈ సెన్సెక్స్ 134.74 పాయింట్లు పెరిగి 76,667.70 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 66.60 పాయింట్లు లాభపడి 23,229.70 వద్ద ట్రేడైంది. ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 91 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 372 పాయింట్లు వృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్సర్వ్, హిందాల్కో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ONGC కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, ICICI, HDFC లైఫ్ సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ క్రమంలో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే మంచి లాభాలను దక్కించుకున్నారు. టాటా మోటార్స్ మూడో త్రైమాసిక ఫలితాల్లో లాభాల క్షీణతతో బలహీనపడింది. ముఖ్యంగా జాగ్వార్ ల్యాండ్ రోవర్ విభాగం, దేశీయ కార్ల అమ్మకాల్లో తగ్గుదల కారణంగా టాటా మోటార్స్ షేర్లు దాదాపు 8.5% పడిపోయాయి. దీంతో ఆటో ఇండెక్స్ మొత్తం 1.2% క్షీణించింది. ఐటీ రంగంలో కూడా లాభాలు తగ్గాయి, ఐటీ ఇండెక్స్ 0.5% పడిపోయింది. ప్రస్తుతం 13 ప్రధాన రంగాలలో తొమ్మిది రంగాలు లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా స్మాల్-క్యాప్, మిడ్-క్యాప్ స్టాక్స్ వరుసగా 0.5%, 0.4% పెరిగాయి.

# ఢిల్లీలో ఊపందుకున్న ప్రచారం




న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్‌లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ బుధవారం తన మేనిఫెస్టోను విడుదల చేసింది.
తామ అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. పూర్వాంచలీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, 300 యూనిట్ల వరకూ ఉచిత కరెంటు, రూ.500 ధరకు ఎల్‌పిజి గ్యాస్ సిలెండర్ వంటి హామీలు ఇచ్చింది. రూ 25 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య భీమా, ఉచిత రేషన్ కిట్లు కూడా పార్టీ హామీల్లో ఉన్నాయి. 22 ఫోకస్ ఏరియాలుగా విభజించిన ఈ మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ కూడా పాల్గొన్నారు. విద్యాధికులైన నిరుద్యోగులకు నెలకు రూ 8,500 ఒక ఏడాది పాటు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. రూ.5 కే భోజనం పెట్టే ఇందిరా క్యాంటీన్లను ఢిల్లీ వ్యాప్తంగా వంద ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా జైరాం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో కాలుష్య సమస్యను పరిష్కరించడంలో రాష్ట్రంలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు.

# పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదు

న్యూఢిల్లీ : రాష్ట్ర కోటా కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) వైద్య కోర్సుల్లో సీట్లకు నివాస ఆధారిత రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగంలోని అధికరణం 14కు విరుద్ధం అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాలకు గతంలో కేటాయించిన 50శాతం కోటాల కింద పిజి వైద్య కోర్సుల్లో ప్రవేశం ప్రతిభ ఆధారంగా అంటే నీట్ స్కోర్లపై మాత్రమే జరగవలసి ఉంది కనుక కోర్టు తీర్పు కీలకమైనది. భారత పౌరులు, నివాసులుగా 'మనకు ఎక్కడైనా నివాసం ఎంచుకునే హక్కు ఉన్నది.




భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పిస్తోంది' అని న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, సుధాం శు ధులియా, ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'మనం అంతా భారత భూ భాగంలో స్థానికులమే. ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర స్థానికత అనేది ఏదీ లేదు, ఒకే ఒక స్థానికత ఉన్నది. మనం అంతా భారత్ వాసులం. భారత్‌లో ఎక్కడైనా నివా సం ఎంచుకునే, దేశంలో ఎక్కడైనా వర్తకం, వృత్తి చేసే హక్కు మనకు ఉన్నది' అని కోర్టు వెల్లడించింది. 'భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు ఇస్తోంది' అని బెంచ్ తెలిపింది. 'ఒక నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారి కోసం' రిజర్వేషన్ల ఆలోచన చేసి ఉండవచ్చునని, అయితే, అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనే అని కూడా కోర్టు గుర్తించింది. 'స్పెషలైజేషన్ చేసిన డాక్టర్ల ప్రాముఖ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే నివాసం ఆధారంగా ఉన్నత స్థాయిలో రిజర్వేషన అధికరణం 14కు విరుద్ధం' అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఇప్పటికే మంజూరైన నివాసిత ఆధారిత రిజర్వేషన్లను ఈ తీర్పు ప్రభావితం చేయబోదని, అటువంటి ఎంపిక నిబంధనల ఆధారంగా తమ డిగ్రీలను పూర్తి చేసిన విద్యార్థులపై కూడా ప్రభావం ఉండదని కోర్టు తెలియజేసింది. ఈ కేసే 2019 నాటిది. పిజి వైద్య కోర్సులకు స్థానికత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగవిరుద్ధమన్న పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పుపై అప్పీళ్లను సుప్రీం కోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. అయితే, ఈ పరిస్థితి ప్రాముఖ్యాన్ని కోర్టు గుర్తించి ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి ఈ కేసును నివేదించింది.

# నివాసం ఆధారంగా వైద్య సీట్లు సరికాదు



న్యూఢిల్లీ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత సీట్ల కేటాయింపును సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ని ఉల్లంఘించడమేనని తీర్పునిచ్చింది. భారతదేశ పౌరులుగా, నివాసితులుగా ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు మనకి ఉందని, అదేవిధంగా దేశంలోని విద్యాసంస్థల్లో ఎక్కడైనా అడ్మిషన్‌ను ఎంచుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ హృషికేశ్‌రారు, జస్టిస్ సుదాన్షు ధౌలియా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "మనమంతా భారత దేశ నివాసులం. ఏ ప్రాంతం, ఏరాష్ట్రం అన్న ప్రశ్న తలెత్తకూడదు. భారతదేశంలో ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. దేశంలో ఎక్కడైనా వ్యాపారం, వృత్తిని నిర్వహించే హక్కు మనకు ఉంది" అని కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలను ఎంచుకునే హక్కుని కూడా రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మాత్రమే నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారికి రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని కోర్టు అంగీకరించింది. ప్రత్యేక విభాగంలో శిక్షణ పొందిన వైద్యుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే నివాస ప్రాతిపదికన ఉన్నత స్థాయిలలో రిజర్వేషన్లు ఆర్టికల్ 14ని ఉల్లంఘించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. తాజా తీర్పు ఇప్పటికే మంజూరు చేసిన నివాస ఆధారిత రిజర్వేషన్లపై ప్రభావం చూపదని, అటువంటి కేటాయింపుల ఆధారంగా పిజి పూర్తి చేసిన విద్యార్థులు కూడా ప్రభావితం కారని కోర్టు పేర్కొంది. పిజి మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హర్యానా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది.

# అమెరికా వస్తువులపై సుంకం తగ్గించే యోచనలో భారత్

న్యూఢిల్లీ: అమెరికా కొ త్త అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ ఇస్తున్న ఝలక్ ల నేపథ్యంలో భారత ప్రభుత్వం కాస్త ఆచీ తూచీ వ్యవహరించాలని భావిస్తున్నట్లు కన్పిస్తోంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని ఉ త్పత్తులపై ఉన్న సుంకాన్ని కాస్త తగ్గించే యోచన చేస్తోంది. ముఖ్యంగా అమెరికా నుంచి దిగుమతి చేసుకునే స్టీల్, ఖరీదైన మోటర్ సైకిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల పై నిధించే దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి నిర్ణయం వల్ల దేశంలోని పరిశ్రమలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించినప్పుడు ఈ విషయంలో ఓ స్పష్టతవస్తుందని భావిస్తున్నారు. నిజానికి భారతదేశం అమెకితా నుండి 20 వస్తువులను దిగుమతి చేసుకుంటుంది, వాటిపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలు ఉన్నాయి. బ్రిక్ దేశాలు అం ట్రంప్ మొదటి నుంచీ గుర్రుగానే ఉన్నాడు. అందుకే ప్రెసిడెంట్ పదవి చేపట్టిన వెంటనే ఈ దేశాలను టార్గెట్ చేస్తూ ఇండియా తోపాటు, చైనా, బ్రెజిల్ పై భారీగా సుంకాల వడ్డింపు తప్పదని హెచ్చరించినట్లు స్పష్టమవుతోంది. ఈ దేశాలను విపరీతంగా టారిఫ్ లు విధించే దేశాలుగా ట్రంప్ పేర్కొనడం తెలిసిందే. అమెరికాను నెంబర్ 1 చేసేందుకు అమెరికాకు నష్టం చేసే దేశాలపైనా, వ్యక్తులపైన భారీగా సుంకాలు విధించాలని భావిస్తున్నట్లు రిపబ్లికన్ ల సమావేశంలో సోమవారం ట్రంప్ చేప్పారు. ప్రధానంగా చైనా టారిఫ్ రూపంలో పెద్దఎత్తున డబ్బు దండుకుంటోందని పేర్కొంటూనే, ఇండియా, బ్రెజిల్ , ఇతర దేశాలను ప్రస్తావించారు. దీనిని ఇక ఎంతమాత్రం సహించబోమని హెచ్చరించాడు కూడా. నవంబర్ అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలకు ముందు సెప్టెంబర్ లో జరిపిన ప్రచారంలోనే ఈ హెచ్చరికలు ధ్వనింపజేశారు. భారత్, చైనా, బ్రెజిల్ అమెరికా ఉత్పత్తులపై ఎంత టారిఫ్ విధిస్తాయో.. అదే స్థాయిలో ఆయా దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధిస్తామని అప్పట్లోనే ట్రంప్ అన్నాడు. నిరుడు భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు కొద్ది గా ముందే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే అప్పట్లో అమెరికా ప్రెసిడెంట్ గా జో బైడెన్ ఉన్నారు. ఇప్పుడు ట్రంప్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలోనే మోదీ మళ్లీ అమెరికాలో పర్యటించనున్నారు. టారీఫ్ ల విషయంలో ట్రంప్ ప్రకటనలతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ట్రంప్ ఎజెండా స్పష్టమైంది. దీనివల్ల అమెరికాలో ఉత్పత్తుల తయారి ఊపు అందుకేవచ్చు. అలాగే ఉక్కు, సెమీ కండక్టర్లు, ఫార్మస్యూటికల్స్ వంటి కీలక వస్తువుల ధరలు ప్రస్తావించడం ద్వారా వాటిని దిగుమతి చేసుకునే దేశాలు సుంకాలను కూడా తగ్గించాలని ట్రెప్ కోరుతున్నట్లు తేటతెల్లం అయింది.

# కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసు




చంఢగీడ్ : ఢిల్లీకి పంపిణీ చేసే నీళ్లలో విషం కలుపుతున్నారనే వ్యాఖ్యలపై ఆప్ నాయకులు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం బుధవారం కేసు నమోదు చేసింది. ఈ విషయాన్ని హర్యానా రెవిన్యూ, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి విపుల్ గోయెల్ తెలిపారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను హర్యానా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సోనిపట్ కోర్టులో కేసు ఫైల్ చేసినట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అసంబద్ధమైనవి, తప్పుదోవ పట్టించేవని అని విపుల్ గోయెల్ ఆరోపించారు. ఇటువంటి నిరాధారమైన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ కఠినంగా వ్యవహరించాలని కోరారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అటు ఢిల్లీ, ఇటు హర్యానా ప్రజల్లోనూ భయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని చెప్పారు



# సిరియా తాత్కాలిక అధ్యక్షుడిగా అహ్మద్ అల్-షరా

డమాస్కస్: దాదాపు 14 సంవత్సరాల అంతర్యుద్ధం తర్వాత సిరియాను పునర్నిర్మించేందుకు, ఐక్యతను ప్రదర్శించడానికి అధ్యక్షుడు బషర్ అసద్‌ను పడగొట్టిన సిరియన్ వర్గాలు బుధవారం మాజీ తిరుగుబాటు నాయకుడు అహ్మద్ అల్-షరాను దేశ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. మాజీ తిరుగుబాటుదారులు అస్సద్ హయాంలో ఆమోదించబడిన సిరియా రాజ్యాంగాన్ని కూడా తోసిపుచ్చి, త్వరలో కొత్త చార్టర్‌ను రూపొందిస్తామని చెప్పారు. సిరియా రాజధాని డమాస్కస్‌లో జరిగిన మాజీ తిరుగుబాటు వర్గాల సమావేశం తర్వాత సిరియా అధ్యక్షుడిని నియమించారు. అల్-షరా నియామకంపై మొదటగా స్పందించినది ఖతార్, "అన్ని సిరియన్ పార్టీల మధ్య ఏకాభిప్రాయం, ఐక్యతను పెంపొందించడం" లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు తెలిపింది. ఇది "సమగ్ర రాజకీయ ప్రక్రియ ద్వారా శాంతియుత అధికార బదిలీ"కి మార్గం సుగమం చేయడంలో సహాయపడుతుందని ప్రకటన పేర్కొంది.



# సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదం

జెడ్డా : సౌదీ అరేబియాలోని పశ్చిమ ప్రాంత నగరమైన జిజాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించారు. ఈ మేరకు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చింది. స్థానిక అధికారులతో, బాధితుల కుటుంబ సభ్యులతో నిరంతరంగా మాట్లాడుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేసింది. అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు హెల్ప్ లైన్ నెంబరును కూడా ఏర్పాటు చేశారు.
ఈ రోడ్డు ప్రమాదంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జెడ్డాలోని కాన్సల్ జనరల్‌తో మాట్లాడానని, అన్ని విషయాలు తెలుసుకున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది, మృతులు ఎక్కడి వారనే వివరాలు తెలియరాలేదు.


### రష్యా చమురు శుద్ధి కర్మాగారంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

రష్యా: రష్యాలోని ఆండ్రియాపోల్ ఆయిల్ పంపింగ్ స్టేషన్‌ను రాత్రిపూట ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. దీని వలన మంటలు, చమురు ఉత్పత్తులు లీక్ అయ్యాయని ఉక్రెయిన్ భద్రతా సేవ వర్గాలు బుధవారం తెలిపాయి. ఉస్ట్-లుగా బాల్టిక్ సముద్ర ఓడరేవు ద్వారా చమురు ఎగుమతి మార్గంలో ఇది భాగమై ఉంది. ఈ దాడి ప్రభావం రష్యాలోని ట్వెర్ ప్రాంతంలోని రష్యన్ క్షిపణి నిల్వ కేంద్రాన్ని కూడా తాకింది. దీని వలన వరుస పేలుళ్లు సంభవించాయని వారు రాయిటర్స్‌కు తెలిపారు. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది. ట్యాంకులు దెబ్బతిన్నాయని, ఉస్ట్-లుగా టెర్మినల్‌కు ప్రధాన పైప్‌లైన్ ద్వారా సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడిందని వారు తెలిపారు. రష్యా చమురు పైప్‌లైన్ గుత్తాధిపత్య సంస్థ ట్రాన్స్‌నెఫ్ట్‌లోని ఎటువంటి అంతరాయాలు లేవని, ట్వెర్ ప్రాంతంలో నష్టం పరిమితంగా ఉందని వివరించారు. బుధవారం రాత్రిపూట జరిగిన డ్రోన్ దాడిలో రష్యాలోని ఒక పెద్ద చమురు శుద్ధి కర్మాగారంపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. అణు విద్యుత్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి ప్రయత్నించిన ప్రయత్నం విఫలమైందని ఒక రష్యన్ అధికారి తెలిపారు. రష్యాలోని నిజ్నీ నొవ్‌గోరోడ్ ప్రాంతంలోని శుద్ధి కర్మాగారంపై జరిగిన దాడి పెద్ద అగ్నిప్రమాదానికి కారణమైందని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. క్స్టోవో నగరంలో రాత్రిపూట ఆకాశాన్ని నారింజ రంగు జ్వాలలు వెలిగిస్తున్నట్లు చూపించే వీడియోను రాయిటర్స్ ధృవీకరించగలిగింది. కానీ అది మండుతున్న శుద్ధి కర్మాగారం అని నిర్ధారించలేకపోయింది.

### బంగ్లాదేశ్ రైల్వే సిబ్బంది సమ్మె విరమణ

ఢాకా : అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బంగ్లాదేశ్ రైల్వే సిబ్బంది మంగళవారం చేపట్టిన నిరవధిక సమ్మెను బుధవారం విరమించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించడంతో సమ్మె విరమించినట్లు రైల్వే యూనియన్ నేత ముజిబుర్ రహమాన్ విలేకర్లకు తెలిపారు. దీంతో రైళ్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రైల్వే సిబ్బంది కొరతగా వుండడంతో అనేకమంది ఉద్యోగులు తమ షెడ్యూల్డ్ పని గంటల కన్నా సుదీర్ఘంగా చేయాల్సి వస్తోంది. అందుకు ప్రతిగా వారికి అదనపు వేతనం, పెన్షన్ ప్రయోజనాలు అందిస్తూ వచ్చారు. 2021 నవంబరులో ప్రభుత్వం ఈ పెన్షన్ ప్రయోజనాలను తొలగిస్తూ వివాదాస్పద నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో కార్మికుల్లో రిటైరైన తర్వాత తమ ఆర్థిక భద్రతపై ఆందోళనలు పెరిగాయి..

# రాష్ట్ర శకటానికి తృతీయ స్థానం



76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర రక్షణ మంత్రి శాఖ బుధవారం వివరాలను వెల్లడించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరిలో మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 స్వర్ణిమ్ భారత్: విరాసత్ అవుర్ వికాస్) నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్: త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన ఖర్చీ పూజ),
ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) నిలిచాయి. సర్వీసెస్ కేటగిరిలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ జము, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సిఐఎస్ఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి. కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల కేటగిరిలో అత్యుత్తమ శకటంగా గిరిజన వ్యవహారాల శాఖ (జన్‌జాతీయ గౌరవ్ వర్ష్) నిలిచింది. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి) భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు, 'జయతి జయ మమ భారతం' నాట్య బృందానికి ప్రత్యేక బహుమతులు లభించాయి. ఆంధ్రప్రదేశ్ శకటానికి మూడో స్థానం లభించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# దక్షిణ సూడాన్‌లో విమానం కూలి 18 మంది మృతి



సూడాన్: దక్షిణ సూడాన్‌లో బుధవారం ఒక చిన్న విమానం కూలిపోయి 18 మంది మరణించారని ఒక అధికారి తెలిపారు. చైనా చమురు సంస్థ గ్రేటర్ పయనీర్ ఆపరేటింగ్ కో. చార్టర్డ్ చేసిన ఈ విమానంలో ఇద్దరు పైలట్లు సహా 21 మంది ఉన్నారని చమురు సంపన్న యూనిటీ రాష్ట్రంలో సమాచార మంత్రి గట్వేచ్ బిపాల్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దక్షిణ సూడాన్ రాజధాని జుబాలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లడానికి చమురు క్షేత్రం సమీపంలో విమానం టేకాఫ్ అవుతుండగా కూలిపోయిందని ఆయన అన్నారు. ప్రమాదానికి కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదని తెలిపారు. అధికారులు ఇంకా బాధితుల వివరాలు వెల్లడించలేదు. విమానం చమురు కార్మికులను తీసుకెళ్తున్నదని స్థానిక మీడియా నివేదించింది. 2011లో సూడాన్ నుండి స్వాతంత్ర్యం పొందిన దక్షిణ సూడాన్ లో చమురు ఉత్పత్తిదారు ప్రధాన ఆదాయం. ప్రభుత్వానికి నిరంతర నగదు ప్రవాహ సమస్యల మధ్య తూర్పు ఆఫ్రికా దేశం చమురు ఉత్పత్తి, ఎగుమతులను పెంచడానికి ప్రయత్నిస్తోంది.

# మీలో ఎనర్జీ తగ్గిపోవడానికి ప్రధాన కారణాలు



సాధారణంగా ఏదైన అనారోగ్యం చేసినప్పుడు శక్తిలేకుండా ఉండటం అనేది సహజం. అలాగే సరైన పోషకాహారం తీసుకోకపోయి, లేదా నిద్రలేమి వల్ల కూడా ఎనర్జీ లేని అనుభూతిని పొందుతుంటారు కొందరు. మీరు బాగా నిద్రించినప్పటికీ మరియు మీరు చూడటానికి ఆరోగ్యంగా కనిపించినప్పటీకి శక్తి (ఎనర్జీ)లేనట్లు కనిస్తున్నారా? ఎల్లప్పుడూ అలసట మరియు విసుగు చెందడం, శక్తి(ఎనర్జీ)లేకున్నట్లు అనిపించడం ఈ లక్షణాలకు కొన్ని సందర్భాల్లో ప్రధాన కారణాలు తెలుసుకోలేము. అయితే అలా ఒక్కసారిగా అలసట మరియు విసుగు పొందడానికి ఈ క్రింది లక్షణాలు కూడా కారణం కావచ్చు. కాబట్టి శక్తి లేకపోవడానికి ప్రధాన కారణం తెలుసుకొన్నట్లైతే తప్పనిసరిగా చికిత్స లేదా నివారణ పద్దతులను పాటించవచ్చు. మరి మీకు శక్తిలేకుండా చేసే ఆ అపరాధి లక్షణాలేంటో ఒక సారి చూద్దాం...

నిద్రించే ముందు ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడం: ఎలక్ట్రానిక్ వస్తువులు అంటే స్మార్ట్ ఫోన్లు, ల్యాప్ టాప్స్, కంప్యూటర్, టీ.వీ చూడటం లేదా వీడియో గేమ్స్ ఆడటం వంటివి నిద్రించడానికి ముందు చేయడం వల్ల మీరు అలసటకు గురికాక తప్పదు. దాంతో విసుగు, ఒత్తిడి ఎక్కువౌతాయి. బ్లడ్ ప్రెజర్ పెరగడం వల్ల మీరు సరిగా నిద్రపోలేరు మరియు గుండె వేగంగా కొట్టుకోవడం వల్ల నిద్ర పట్టనివ్వదు. కాబట్టి, నిద్రించడానికి కనీసం మూడు గంటల ముందు ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగించడానికి ముందు దూరంగా ఉండాలి.

పోషకారలేమి(పూర్ డైట్) కొన్ని క్యాలరీలను తగ్గించుకోవడం వల్ల మీరు కొన్ని పౌండ్ల బరువు తగ్గించుకోవచ్చు. కానీ, శరీరానికి సరిపడ పోషకాహారం తీసుకోకపోవడం వల్ల తీవ్రమైన శక్తి ప్రవాహానికి (శక్తి కోల్పోవడానికి)కారణం అవుతుంది. ఇది పూర్తిగా డైట్ వల్లే జరుగుతుంది. మన తీసుకొనే ఆహారంలో రిఫైండ్ షుగర్స్ మరియు కార్బోహైడ్రేట్స్ వల్ల మీ శరీరంలో నిల్వఉండి. మిమ్మల్ని అలసటకు గురిచేస్తాయి. కాబట్టి ఇటువంటి ఆహారాలకు బదులుగా , మీరు రోజులో సమతుల్య ఆహారం తీసుకోవాలి. అందులో ముఖ్యంగా తాజా పండ్లు మరియు వెజిటేబుల్స్, లీన్ ప్రోటీన్స్, మరియు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మీ రోజంతా మీ శరీరానికి కావల్సిన ఫ్లూయిడ్స్ అందుతాయి. అంటే మూడు పూటల భోజనం మరియు, ఫ్లన్ పుష్టికరమైన స్నాక్స్ !

బ్లూగా అనిపిస్తోందా? డిప్రెషన్ వల్ల చెప్పలేని అలసట, ఆకలి లేకపోవడం, మరియు ప్రతికూల భావాలు మీలో ఉండవచ్చు. ఇవన్నీ కూడా శక్తిలేకపోవడానికి దోహదపడుతాయి. శరీరంలో శక్తి తగ్గినప్పుడు మాటలోనూ, చూపులోనూ కొద్దిగా తేడా కనిపిస్తుంది. చూపు బ్లర్ గా, బ్లూగా అనిపిస్తుంది. డిప్రెషన్ తో బాధపడే వారు డాక్టర్ ను సంప్రదించి, ట్రీట్మెంట్ తీసుకోవడానికి ప్రత్నించాలి. మరియు వ్యాయామాల ద్వారా శక్తిని పొందడానికి ప్రయత్నించాలి. అలాగే డాక్టర్ కౌన్సిలింగ్ ద్వారా కొన్ని మెడికేషన్స్ ను వాడమని సూచిస్తారు.

యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ( జఊఎ)లేదా ఈస్ట్ ఇన్ఫెక్షన్ సాధరణంగా ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపస్తుంటుంది. ఇటీవల మీరు కనుక యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ కు గురిఅయినట్లైతే, తాత్కాలికంగా ఉన్నట్లైతే పర్వాలే. కానీ, సమస్య ఇప్పటీకి అలాగే ఉంటే, మీరు తీవ్రమైన అలసట ఫీలింగ్ ను కలిగి ఉంటారు. వెంటనే డాక్టర్ ను సంప్రదించి ఈ సమస్య నుండి బయటపడటానికి నిర్థారించుకోండి.

నిద్రలేమి( స్లీప్ ఆప్నియా) రాత్రిల్లో మీర గాథ నిద్రపోతున్నారని మీకు అనిపించినా, కొన్ని సందర్భాల్లో మీరు నిద్రపోరు. మీరు నిద్రలేమితో బాధపడుతుంటారు, ఈ పరిస్థితుల్లో మీరు శాస్వపీల్చుకోడం కొన్ని సందర్భాల్లో తగ్గినట్లు అనిపిస్తుంది. ఇది మీ నిద్రకు అంతరాయం కలిగిస్తోందన్న విషయం మీకు కూడా తెలియదు. కాబట్టీ, మీతో ఉన్న మీ పాట్నర్ ను అడిగి తెలుసుకోండి, నిద్రించేటప్పుడు శ్వాసతీసుకోవడం కష్టంగా అనిపిస్తోందా లేదా గురకపెడుతూ నిద్రిస్తున్నానా అని అడిగితెలుసుకోవాలి.? అలా అయితే , అది , మీరు బరువు తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి, అలాగే ధూమపానం కూడా నివారించాలి లేదా డాక్టర్ ను సంప్రదించండి.

థైరాయిడ్ సమస్యలు హైపోథైరాయిడిజం, ఇది ఒక థైరాయిడ్ , ఈ థైరాయిడ్ గ్రంథుల యొక్క ప్రధాన పని జీవక్రియలను క్రమబద్దం చేయడం( లేదా మీరు తీసుకొనే ఆహారంను శక్తిగా మార్చుతుంది.) హైపోథైరాయిడ్ ఉన్నవారు జీవక్రియలకు అంతరాయ కలిగితస్తుంది, దాంతో మీలో శక్తిని తగ్గించేస్తుంది మరియు ఫలితంగా బరుతు తగ్గుతారు. మీరు థైరాయిడ్ సమస్య ఉన్నట్లు అనుమానిస్తుంటే కనుక, మీ శరీరంలో హార్మోన్ల స్థాయిలను కనుక్కోవడానికి మీరు వైద్యుడిని సంప్రధించండి.


మీరు రక్తహీనత కలిగి ఉన్నా రక్తహీనత వల్ల కూడా శక్తిలేకుండా ఉండటాకి కారణం కావచ్చు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య రుతుక్రమ సమయంలో అధికంగా రక్తస్రావం అవ్వడంతో రక్తంలోని ఐరన్ లోపంకు కారణమవుతుంది. ఫలితంగా బ్లెడ్ సెల్ కౌంట్ తగ్గిపోతుంది. మరియు మీకు రెడ్ బ్లడ్ సెల్స్ చాలా అవసరం అవుతుంది. ఎందుకంటే మీ శరీరంలోని అన్ని అవయావలకు మరియు కణజాలలకు ఎర్రరక్త కణాలు ఆక్సిజన్ మరియు శక్తిని తీసుకెళుతుంది. రక్తహీనత ఎదుర్కోవడానికి మీ రెగ్యులర్ డైట్ లో ఐరన్ రిచ్ ఫుడ్స్, అంటే సెష్ ఫిష్, బీన్స్, త్రునధాన్యాలు, సెరెల్స్ మరియు బీఫ్ మరియు లివర్ వంటివి చేర్చుకోవాలి.

మధుమేహ వ్యాధి మధుమేమ వ్యాధి ప్రారంభదశల్లో ఉన్నట్లైతే, చాలా మంది వారికి తెలియకుండానే డయాబెటిస్ తో బాధపడుతుంటారు . డయాబెటిస్ కు ప్రధాన కారణం మీ రక్తప్రవాహంలో ఇన్సులిన్ అధికంగా ఉండటం దానివల్ల ఇది ఇన్సులిన్ సెల్స్ శోషణ వల్ల అదనపు చక్కెరలకు కారణం అవుతుంది. ఈ మొత్తం వ్యవస్థ అలసటకు కారణమౌతుంది . మీరు డయాబెటిస్ కలిగిన కుటుంబ చరిత్ర కలిగిన లేదా అధిక బరువు ఉన్నా, వెంటనే డాక్టర్ ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం మంచిది.

చాలా కాఫిన్ కాఫీలోని కెఫిన్, కేఫినేటెడ్ టీలు, సోడా, ఎనర్జీ డ్రింక్స్, కొన్ని వైద్యపరమైన మందులు మరియు చాక్లెట్స్ వల్ల మీరు త్వరగా నిద్రపట్టకుండా చేస్తుంది. వీటిని అధిక మోతాదులో తీసుకోవడం వల్ల హార్ట్ రేట్ పెరుగుతుంది, బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. చివరికి అలసటకు గురికావల్సి వస్తుంది . కాబట్టీ ఎక్కువ మెత్తంలో కెఫిన్ తీసుకుంటే ఈ రోజో చెక్ పెట్టండి

డీహైడ్రేషన్ (నిర్జలీకరణము) మీరు అలసట చెంది ఉంటే చాలా సాధారణ మరియు తక్షణ పరిష్కారము నీరు త్రాగాల్సి ఉంటుంది. డీహైడ్రేషన్ కూడా ఎనర్జీని తగ్గించడానికి ప్రధాణ కారణాలలో ఒకటి. మీ శరీరానికి తగినంత నీరు అందకపోవడం వల్ల డీహైడ్రేషన్ కు గురికావల్సి వస్తుంది. యూరిన్ డార్క్ ఎల్లో కలర్ లో ఉంటే మీరు డీహైడ్రేషన్ తో బాధపడుతున్నట్లు గ్రహించాలి అందుకు మీరు ఎక్కువగా నీరు తీసుకోవాలి.






# సౌందర్యాన్ని మెరుగుపరిచే అద్భుతమైన చిట్కాలు

సాధారణంగా మన శరీరం సీజన్ బట్టి మారుతుంటుంది. ఉదాహరణకు, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేదు. అదే విధంగా చలికి మన శరీరం సహరించదు, శీతాకాలంలో చర్మం పగులు, దురుద వంటి సమస్యలు, ఇలా సహజంగా వాతావరణంలో మార్పులతో పాటు మన శరీరానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా బయట ఎండ, వేడిమి, గాలి, కాలుష్యానికి ప్రభావం అయ్యేది ముఖం, కాళ్ళు, చేతులు. ముఖ్యంగా అన్ని కాలల్లోనూ ఆరోగ్యవంతమైన చర్మం ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది. ఇప్పటీకి మీ చర్మం టాన్(ఎండ వేడిమి, కాలుష్యం వల్ల చర్మం నల్లగా మారినట్లైతే) కు గురైనట్లైతే మీ చర్మాన్ని ఆరోగ్యంగా, తెల్లగా, బిగువైన చర్మ సంరక్షణ, చర్మానికి తగినంత హైడ్రేషన్ కలిగి ఉండాలి. అలా ఈ లక్షణాలన్ని మీరు పొందాలంటే, అందుకు 10 సులభ చిట్కాలున్నాయి.

రెగ్యులర్ గా డ్రై బ్రష్ చేయాలి: మీరు రెగ్యులర్ గా చాలా స్మూత్ గా ఉండే డ్రై బ్రష్ ను ఉపయోగించి మీ శరీరాన్ని సర్క్యులర్ మోషన్ లో రబ్ చేయాలి. ఇది మీ శరీరంలో బ్లడ్ సర్క్యులేషన్ జరపడానికి మాత్రమే కాదు, ఇది మీ శరీరంలోని సెల్యులైట్ ను తగ్గించేందుకు సహాయపడుతుంది, కానీ సున్నిత చర్మం క్రింద ఉండే డెడ్ స్కిన్ సెల్స్ ను ఎక్స్ఫోలియేట్ చేయాల్సి ఉంటుంది.

ఒక మృదువైన కాన్వాస్ సృష్టించు మీ శరీరానికి డ్రై బ్రష్ చేసిన తర్వాత, ఇంట్లో బాడీ స్క్రబ్ ఉపయోగించి స్నానం చేయాలి. అందుకు కొబ్బరి నూనెలో కొద్దిగా పంచదార వేసి మీ చర్మాన్నికి మర్ధన చేయాలి. ఇది ఒక అద్భుతమైన స్పాను తలపిస్తుంది. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీని సువాసన అద్భుతంగా ఉండటంతో పాటు, ఇది ఒక అద్భుతమైన మార్పును తీసుకొస్తుంది.

బాడీ వాష్ తో మాయిశ్చరైజ్ చేయాలి ప్రస్తుత రోజుల్లో బాడీ వాష్ ఎక్కువగా ఆఫర్ చేస్తున్నారు! ఈ బాడీ వాష్ లలో చాలా వరకూ యాంటీఆక్సిడెంట్స్ మరియు స్కిన్ ఫిర్మింగ్ పదార్థాలు కలిగి ఉన్నాయి. అందులో మీకు నచ్చిన మీ చర్మ తత్వానికి సరిపోయే వాటిని ఎంపిక చేసుకోండి. ఒక వేళ మీ శరీరానికి ఎక్స్ ట్రా హైడ్రేషన్, స్కిన్ క్లారిఫైయింగ్, లేదా స్కిన్ ఎక్స్ ఫ్లోయేట్ కు అవసరం అయ్యే వాటిని ఎంపిక చేసుకోవడం ఉత్తమం. ఇంకా కొన్ని ఆల్ఫా హైడ్రాక్సి యాసిడ్స్ లేదా గ్లైకోలిక్ యాసిడ్స్ వంటివి స్కిన్ ఎక్స్ ఫ్లోయేషన్ కు అద్భుతంగా సహాకరిస్తాయి

మీ చర్మానికి మాయిశ్చరైజ్ చేయడానికి ముందు నూనెను ఉపయోగించండి: అవును, ఇది ఒక అదనపు స్టెప్, కానీ నూనెను చర్మానికి లేయర్ గా అప్లై చేయడం వల్ల ఇది చర్మం మీద లైట్ లేయర్ గా ఉండి చర్మానికి మాయిశ్చరైజర్ గా లాక్ చేస్తుంది. కాబట్టి, మీకు నచ్చిన మీ ఫేవరెట్ ఆయిల్ ను మీ చర్మానికి అప్లై చేయండి. ఉదా మోనోయ్ ఆయిల్ లేదా బయో ఆయిల్ వంటివి మీ స్ప్రే బాటిల్లో నిల్వ చేసుకొని, స్నానం చేసి, తుడుచుకొన్న తర్వాత బాడీ మొత్తం స్ప్రే చేసుకోండి.

కడుపు ఉబ్బరంను నివారించండి: మూడు రోజుల డిటాక్స్ ను ట్రై చేయండి. మూడు రోజుల డిటాక్స్ వల్ల చర్మం ఉబ్బ తగ్గి, చర్మ కాంతి పెంచేలా చేస్తుంది . చర్మం డిటాక్స్ చేయడాని వివిధ రకాల జ్యూసులు ఉన్నాయి. వాటిని ఉపయోగించండి మరియు కాఫీ, మద్యం, ఉప్పు మరియు షుగర్ వంటివి తగ్గించుకోండి. దాంతో మీ పొట్ట, సౌకర్యవంతంగా ఉంటుంది. పొట్ట ఫ్లాట్ గా కూడా అనిపిస్తుంది.

స్ట్రెచ్ మార్కులను నివారించండి: స్ట్రెచ్ మార్కులను (చర్మం మీద చారలను)శాస్వతంగా నివారించడానికి వీలుపడదు, కానీ ఇక ముందు అలాంటి చారలు చర్మం మీద ఏర్పడకుండా నివారించడానికి రెగ్యులర్ గా మాయిశ్చరైజ్ చేయాల్సి ఉంటుంది మరియు ఎక్కువగా నీళ్ళు తాగాలి. ప్రస్తుతం ఉన్న చారలను నివారించడానికి రేషనల్ ప్రొడక్ట్స్ ను మీరు ప్రయోగించవర్చు. అవి సెల్ టోనర్లను పెంచుతుంది మరియు చర్మంలోని కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా పెంచుతుంది. మీకు స్ట్రెచ్ మార్క్ ఉంటే సన్ స్క్రీన్ లోషన్ ను అప్లై చేయండి. ఇది స్ట్రెచ్ మార్కులను నివారిస్తుంది.





సెల్యులైట్ తో పోరాడండి: సెల్యులైట్ ను తగ్గించుకోవడానికి రెగ్యులర్ గా డైలీ బేస్ లో సెరమ్ ను ఉపయోగించండి. మీకు సమస్య ఉన్న ప్రదేశంలో దీన్ని అప్లై చేయండి. స్ట్రెచ్ మార్కులున్న టమ్మీ మరియు బ్యాక్ లో సర్క్యులర్ మోషన్ లో అప్లై చేస్తూ మర్ధన చేయాలి.

మల్టీ టాస్కింగ్ మాయిశ్చరైజర్: స్కిన్ ఫిర్మింగ్ కు ఉపయోగపడే మాయిశ్చరైజర్ ను ఉపయోగించండి. ఇది కొల్లాజన్ ను ఉత్పత్తి చేస్తుంది మరియు చర్మంలో స్థితిస్థాపకతకు సహాయపడుతుంది. వీటి ద్వారా నేచురల్ స్కిన్ కలర్ పొందవచ్చు.

సన్ స్క్రీన్ లోషన్ ప్రతి రోజూ అప్లై చేయాలి ఇది చాలా ముఖ్యమైన పద్దతి. చాలా మంది మహిళలు ముఖ్యంగా గుర్తుంచుకోవల్సిన విషయం ప్రతి రోజూ ముఖానికి తప్పని సరిగా సన్ స్క్రీన్ లోషన్ మర్దన చేయాలి, కానీ శరీరానికి మాత్రం కాదు. ముఖ్యంగా మీ శరీరానికి బచీతీ15కలిగి మాయిశ్చరైజర్ ను ఎంపిక చేసుకొని ప్రతి రోజూ అప్లై చేయండి. రోజులో మళ్ళీ అవసరం అనిపిస్తే తిరిగి అప్లై చేసుకోవచ్చు. దీర్ఘ కాలంలో వ్యత్యాసాన్ని తప్పకు చూపెడుతుంది

ఫైనల్ టచ్: ప్రకాశవంతమైన శరీర రంగును పొందడానికి కొన్ని రంగులను జోడించండిమరియు ఇవి కండర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతాయి. స్కిన్ టోన్ కు సరిపడే పౌడర్లను ఉపయోగించడం వల్ల చర్మం ప్రకాశవంతంగా కనబడుతుంది.

# కోరియాండర్ ఫ్రైడ్ రైస్



సాధారణంగా ఉద్యోగస్తులు-పిల్లలున్న ఇంట్లో అయితే, వారం అంతా కష్టం పడి, అలసిపోయినట్లు అనిపిస్తుంటే? అప్పుడు మీకు ఒక్కడ ఒక సులభమైన రెసిపి ఉంది. చిల్లీ కోరియాండర్ రిసిపి చాలా త్వరగా తయారయ్యే చైనీస్ వంటకం ఇది కొంచెం కారంగా, రుచికరంగా ఉంటుంది. ఈ స్పెషల్ రైస్ ఐటమ్ ను తింటుంటే ఉల్లాసకరంగా ఉంటుంది . సాధారణంగా చైనీస్ వంటలు తయారుచేయడం చాలా తేలిక మరియు చాలా సులభం. మరియు చైనీస్ వంటలంటే ప్రతి ఒక్కరీకి అమితమైన ఇష్టం. ఈ స్పైసీ చిల్లీ కోరియాండ్ రైస్ ఎప్పుడైనా తయారుచేసుకొనే ఒక ఉత్తమ రిసిపి. చిల్లీ కోరియాండర్ రైస్ రిసిపి ని ఒక అద్భుత కాంబినేషన్ రెడ్ చిల్లీ మరియు గ్రీన్ చిల్లీ కాంబినేషన్ లో తయారుచేసుకుంటారు. మీరు కూడా స్పైసీ ఫుడ్ ప్రియులైతే, మీ డిన్నర్ కోసం ఒక ప్రత్యేకమైన వంటకం ఇది. దీన్ని ప్రయత్నించండి. మరియు ఇందులో సోయా సాస్ చేర్చడం వల్ల ఒక పుల్లని టేస్ట్ అందిస్తుంది. స్పైసీ మరియు ట్యాంగీ ఫ్లేవర్ తో ఒక అద్భుతమైన రుచిని అందిసన్తా..టేస్ట్ బడ్స్ ను మరింత ఊరిస్తుంటుంది. మరి దీన్ని ఎలా తయారుచేయాలో చూద్దాం... స్పైసీ చిల్లీ – కోరియాండర్ ఫ్రైడ్ రైస్

కావల్సిన పదర్థాలు:

బియ్యపు: 2 cups

నీళ్ళు: 4 cups

వెల్లుల్లి: 6-7 రెబ్బలు(చిన్న ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి)

ఎండు మిర్చి: 1 (మధ్యకు తుంచి పెట్టుకోవాలి)

పచ్చిమిరపకాయలు: 4 (మధ్యకు కట్ చేసి పెట్టుకోవాలి)

సోయా సాస్: 1tbsp

కొత్తిమీర: 4tbsp(సన్నగా తరిగి పెట్టుకోవాలి)

ఉప్పు: రుచికి సరిపడా

నూనె: 1tbsp

తయారుచేయు విధానం: 1. ముందుగా బియ్యంను శుభ్రంగా కడిగి డీప్ బాటమ్ పాన్ లో వేసి, సరిపడా నీళ్ళు పోసి మీడియం మంట మీద అన్నం వండిపెటుకోవాలి. 2. అన్నం తయారుచేసుకొన్న తర్వాత అన్నంను ఒక ప్లేట్ లోనిక మార్చుకొని చల్లార్చుకోవాలి. 3. అన్నం చల్లారే లోపు, పాన్ ను వేడి చేసి అందులో కట్ చేసి పెట్టుకొన్ని వెల్లుల్లి ముక్కలు వేసి ఒక నిముషం మీడియం మంట మీద వేగించుకోవాలి. 4. తర్వాత అందులో రెడ్ చిల్లీ మరియు గ్రీన్ చిల్లీ ముక్కులు వేసి మరో నిముషం వేగించుకోవాలి. 5. ఇప్పుడు అందులో సోయాసాస్, చల్లారబెట్టుకొన్ని అన్నం, ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి, 5నిముషాల పాటు ఫ్రై చేసుకోవాలి. 6. ఒకసారి వేగించుకొన్న తర్వాత స్టౌ ఆఫ్ చేసి, వేడి వేడి గా సర్వ్ చేయాలి. అంతే స్పైసీ చిల్లీ –కోరియాండర్ రైస్ రెడీ. ఈ టేస్టీ రైస్ ను మీకు నచ్చిన సైడ్ డిష్ తో తింటూ ఎంజాయ్ చేయవచ్చు.



## విల్లు ఎక్కుపెడుతూ.. డప్పు వాయించిన పవన్ కల్యాణ్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా చెప్పిన ప్రకారం మేకర్స్ పవన్ కల్యాణ్ పాడిన ఈ పాటకు సంబంధించిన బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. పవన్ కల్యాణ్ స్టూడియోలో వీరమల్లుగా విల్లు ఎక్కుపెడుతూ.. మరోవైపు డప్పు వాయిస్తూ ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పాడుతున్న పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.



# వయస్సు అనేది అసలు సమస్యే కాదు


### ఏజ్ గ్యాప్‌పై ప్రగ్యా జైస్వాల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్ . ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.

# నేను తెలంగాణ వాడినే..

### హాలీవుడ్ సింగర్ వ్యాఖ్యలపై స్పందించిన విజయ్ దేవరకొండ

ప్రపంచ ప్రఖ్యాత మ్యూజిక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే' ఇండియా టూర్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి అయిన విషయం తెలిసిందే. ఇండియాలోని అగ్ర నగరాలైన ముంబైతో పాటు అహ్మదాబాద్‌లో ఈ కన్సర్ట్ జరుగగా.. సూపర్ రెస్పాన్స్ రావడంతో పాటు ఈ వేడుకకు సింగర్ శ్రేయ ఘోషల్‌తో పాటు పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరై సందడి చేశారు. ఇదిలావుంటే అహ్మదాబాద్‌లో జరిగిన కన్సర్ట్‌లో తాను తెలంగాణ వాడి నేనని క్రిస్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన ఈవెంట్‌లలో తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆ ప్రాంతంకి చెందిన వాడినని క్రిస్ చెబుతుంటాడు. ఇండియా కన్సర్ట్‌లో కూడా తాను తెలంగాణ వాడినని.. తమ బ్యాండ్‌కు చెందిన సభ్యులంతా భారత్‌కు చెందినవారేనని చెప్పుకోచ్చాడు. అయితే క్రిస్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నువ్వు మా తెలంగాణ ముద్దు బిడ్డవి అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు విజయ్ దేవరకొండ కూడా స్పందించారు. ఇన్‌స్టా వేదికగా రాసుకోస్తూ.. వెల్‌కమ్ క్రిస్ మార్టిన్. జై బోలో తెలంగాణ సినిమాలోని పొడుస్తున్న పొద్దు మీద సాంగ్‌తో పాటు, కోల్డ్ ప్లే మీద ఎవరైనా మ్యాషప్ చేస్తే బాగుంటుంది అని విజయ్ రాసుకోచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ కామెంట్ వైరల్‌గా మారింది.





# శివ కార్తికేయన్ 'పరాశక్తి' టైటిల్ టీజర్ రిలీజ్

అమరన్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ నటుడు శివ కార్తికేయన్ మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆకాశం నీ హద్దురా లాంటి సూపర్ హిట్ అందుకున్న తెలుగు దర్శకురాలు సుధా కొంగర తన తదుపరి చిత్రం శివ కార్తికేయన్‌తో చేస్తున్న విషయం తెలిసిందే. రెడ్ జెయింట్, డాన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయం రవి విలన్‌గా నటిస్తుండగా.. శ్రీలీల, అథర్వ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను వదిలారు. ఈ సినిమాకు దివంగత నటుడు శివాజీ గణేషన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం పరాశక్తి అనే టైటిల్‌ను పెట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక టీజర్ చూస్తే.. 1960, 70ల కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. శివకార్తికేయన్ ఇందులో స్టూడెంట్ లీడర్‌గా కనిపించబోతున్నాడు. సైన్యమై కదలిరా.. పెను సైన్యమై కదలిరా అంటూ శివ కార్తికేయన్ టీజర్‌లో చెప్పిన డైలాగ్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు.

# తండేల్‌కు సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అవుతుందా?



సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్' నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332